ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 12 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 26 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జాతీయ రహదారులు, ఆర్ఆర్ఆర్ పురోగతిపై సీఎం సమీక్ష !



# ఫోర్త్ సిటీకి... మెట్రో అనుమతులు

**-డీపీఆర్ సిద్ధం చేయండి**
**-రెండో దశ అనుమతుల కోసం కేంద్రంతో**
**-నిరంతరం సంప్రదింపులు**
**-మూసీ పనుల్లో వేగం పెంచండి**
**-మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన అద్భుతంగా ఉండాలి**
**-వందేళ్ల అవసరాలకు తగినట్లుగా డ్రై పోర్టు**
**-ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి**
**-అధికారులతో సమీక్షల్లో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్):** ఫోర్త్ (ఫ్యూచర్) సిటీ వరకు మెట్రో రైలును విస్తరించాలని, అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మెట్రో రెండో దశ విస్తరణ పనులకు సంబంధించిన పురోగతిపై ఆరా తీశారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెట్రో రైలు విస్తరణ పనులు, మూసీ పునరుజ్జీవం పనులు, జాతీయ రహదారుల నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) పురోగతిపై ముఖ్యమంత్రి ఆయా శాఖల అధికారులతో వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. మెట్రో విస్తరణకు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో సంబంధిత అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు రాష్ట్ర అధికారులు సీఎంకు వివరించారు. మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు(36.8కి.మీ), రాయదుర్గంకోకాపేటనియోపోలీస(11.6 కి.మీ), ఎంజీబీఎస–చాంద్రాయణగుట్ట(7.5కి.మీ), మియాపూర్– పటాన్‌చెరు(13.4కి.మీ), ఎల్‌బీనగర్–హయత్‌నగర్(7.1కి.మీ)వరకు మొత్తం 76.4కిలోమీటర్లకు రూ.24,269 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారు. కేంద్రం నుంచి




## లేక్ వ్యూ పార్కులో జ్యోతిరావు ఫూలే విగ్రహం

స్థలాన్ని పరిశీలించిన సీఎం

సంఘ సంస్కర్తకు ఘన నివాళులు



**హైదరాబాద్, ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్):** హుస్సేన్‌సాగర్ తీరాన ఇందిరాగాంధీ రోటరీ పక్కన గల లేక్‌వ్యూ పార్కులో సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. శుక్రవారం ఫూలే జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి లేక్‌వ్యూ పార్కును సందర్శించారు. ఫూలే విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని

## విద్యుత్ సంస్కరణలకు సిద్ధం!

**ఆర్డీఎసఎస్, ఇతర పథకాల్లో చేరేందుకు పంపిణీ సంస్కరణల కమిటీ ఏర్పాటు.. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్):** విద్యుత్ పంపిణీ రంగంలో సంస్కరణల అమలుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్డీఎసఎస)తోపాటు 'ధర్తి అబా జన్‌జాతీయ గ్రామ ఉత్కర్ష్ యోజన (డీఏజేజీయూఏ) ఇతరత్రా పథకాల అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లకు తుదిరూపు ఇవ్వడంతోపాటు పథకాల అమలు పర్యవేక్షణకుగాను రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్కరణల కమిటీ(డీఆర్‌సీ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా, ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి మెంబర్/కన్వీనర్‌గా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, అటవీ పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యులుగా, దక్షిణ డిస్కమ్ సీఎండీ, ఉత్తర



## సన్నబియ్యం సంబరాల్లో పాల్గొనండి

ఈ పథకాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి

కాంగ్రెస్ నేతలకు మంత్రి ఉత్తమ్, టీపీసీసీ చీఫ్ పిలుపు








**హైదరాబాద్, ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్):** సన్నబియ్యం సంబరాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ విప్లవాత్మక పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సన్నబియ్యం పంపిణీ, రైతుల నుంచి సన్న వడ్ల కొనుగోళ్లపై కాంగ్రెస్ నేతలు, బ్లాక్, మండల అధ్యక్షులతో మంత్రి ఉత్తమ్ జూమ్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఇందులో టీపీసీసీ చీఫ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ?ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు క్షేత్రస్థాయి కాంగ్రెస్ నేతలు సహకరించాలని కోరారు.

## ఢిల్లీని కమ్మేసిన ఇసుక తుఫాను..

రెడ్ అలర్ట్, 15 విమానాలు రద్దు



## అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు..

అమిత్‌షా బిగ్ స్టేట్‌మెంట్



## చేతులు కలిపిన హైడ్రా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్

సాటిలైట్ సమాచారంతో కబ్జాదారులకు ఇక చుక్కలే



# ఫోర్త్ సిటీకి... మెట్రో అనుమతులు

అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నం చేయాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని సీఎం ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవల్‌పమెంట్ యూనివర్సిటీ వరకు 40 కి.మీ మేర మెట్రో ప్రాజెక్టును విస్తరించాల్సి ఉందన్నారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట్ వరకు పొడిగించాలని, అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ, ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ సంస్థలను మెట్రో విస్తరణలో భాగస్వాములు చేయాలని ఆయన సూచించారు.

'మూసీ'కి అనుగుణంగా జూపార్కు అప్‌గ్రేడ్

మూసీ పునరుజ్జీవన పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై వంతెన నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని, ఈలోపు అందుకు అవసరమైన సర్వేలు చేపట్టాలని, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ బాపూఘాట్‌లో నిర్మించతలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు, మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న వంతెన నమూనాలను పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే రెండున్నర కిలోమీటర్ల పొడవైన వంతెనను అద్భుతంగా నిర్మించాలని, సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం సూచించారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ ప్యారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా మీర్ ఆలం చెరువులోని మూడు ఐలాండ్స్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతోపాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, యాంఫీథియేటర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలని సూచించారు. చెరువులో నీటి శుద్ధి చేయడంతోపాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని, పీపీపీ విధానంలో ఐలాండ్స్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. మీర్ ఆలం వంతెన అభివృద్ధి పనులతోపాటు ఐలాండ్స్ జోన్ ఆనుకుని ఉన్న జూపార్క్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. ఐలాండ్స్ అభివృద్ధి దృష్టిలో పెట్టుకుని జూ పార్క్‌ను కూడా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

జాతీయ రహదారులకు భూసేకరణపై దృష్టి

రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రై పోర్టుకు రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు. రీజినల్‌రింగ్‌రోడ్ సమీపంలో సరైన ప్రాంతంలో ఈ పోర్టు ఉండాలని పేర్కొన్నారు. జాతీయ రహదారులకు భూసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణభాగం డీపీఆర్ నివేదికను త్వరగా తెప్పించాలన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించే జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. భూసేకరణలో సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని సీఎస్ శాంతి కుమారికి సూచించారు. సమీక్షల్లో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీని కమ్మేసిన ఇసుక తుఫాను..

న్యూఢిల్లీ: వేసవి తాపంతో అల్లాడుతున్న ఢిల్లీని వరుసగా రెండోరోజైన శుక్రవారంనాడు కూడా బలమైన ఈదురు గాలులు, ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు చుట్టుముట్టాయి. ఇసుక తుఫాను ముట్టడించడంతో సిటీలోనూ, పరిసర ప్రాంతాల్లోనూ దట్టమైన మేఘాలు కమ్ముకుని చిమ్మచీకట్లు కమ్ముకున్నాయి. దీంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్దిగంటలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేసింది. వాతావరణ ప్రతికూలత కారణంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 15 విమానాలను రాకపోకలను దారి మళ్లించారు.

%నవశ్రీశ్లు వీజణ జుశ్రీవమీఅశీఅం%: ఢిల్లీ ఎంసీడీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలకు నోటిఫికేషన్

రాజధాని నగరంలోని మండి హౌస్, ఢిల్లీ గేట్ సహా పలు ప్రాంతాల్లో బలమైన గాలులతో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఒక చెట్టు మొదలు విరిగిపడి మోటార్ వాహనం దెబ్బతినడంతో పాటు రోడ్లపై అడ్డంగా విరిగిపడిన చెట్ల కొమ్మలతో ట్రాఫిక్ అంతరాయాలు చోటుచేసుకున్నాయి. రాబోయే మూడు గంటల్లో పెనుగాలులు, పిడుగులతో కూడిన ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఢిల్లీ, ఎన్‌సీఆర్, హర్యానా, తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇండ్ల నుంచి బయటకు రావద్దని, తప్పనిసరైన పక్షంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేసింది. పెనుతుఫాను తాకిడితో ప్లాంటేషన్లు, వ్యవసాయ ఉత్పత్తులు, స్టాండింగ్ క్రాప్‌కు నష్టం వాటిల్లవచ్చని, పశుగ్రాసం దెబ్బతినవచ్చని అంచనా వేస్తున్నారు.

గంటకు 80 కిలోమీటర్ల వేగంతో..

కాగా, ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతంలో పెనుగాలుల వేగం 40 నుంచి 60 కిలోమీటర్లుగా ఉంటుందని, ఇది 80 కిలోమీటర్ల వేగానికి పెరిగే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ అంచనా వేసింది.

# చేతులు కలిపిన హైడ్రా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్

హైదరాబాద్, ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్):

సాటిలైట్ సమాచారం తో చెరువులు ప్రభుత్వ స్థలాలు, రోడ్లు, కబ్జాలకు కళ్లెం వేయడానికి నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (%చీ=ూజ%)తో హైడ్రా ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పంద పత్రాలపై హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ సంతకాలు చేశారు. ఓఆర్ ఆర్ పరిధిలో భూముల వివరాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి హైడ్రా కసరత్తు ప్రారంభించిందని రంగనాథ్ చెప్పారు. ఎక్కడ చెరువు ఉంది? ఆ చెరువు విస్తీర్ణం ఎంత? కాలువలు, నాలాల పరిస్థితి ఏంటి..? అనే సమాచారంతో పాటు ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించి సరైన హద్దులతో సమాచారాన్ని హైడ్రా సేకరిస్తుందన్నారు.

ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల వివరాలతో పాటు.. చెరువుల హద్దులు అందుబాటులో ఉంటే ఆక్రమణలకు ఆస్కారం లేకుండా ఉంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువుల ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్లకు సంబంధించిన హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా ముందున్న లక్ష్యమని అన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ ఆర్ ఎస్ సీ శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యంగా చెప్పారు.

%చీ=ూజ% సహకారం ఎలా ఉంటుంది?

విపత్తుల నిర్వహణ, నీటి వనరుల రక్షణ కోసం జియో ఆధారిత జియోస్పేషియల్ డేటా మద్దతు, సాంకేతిక సహకారం హైడ్రాకు అందుతుంది. రిమోట్ సెన్సింగ్ %ఱ +ూ% సాంకేతికతను వినియోగించి తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్) కోసం భౌగోళిక డేటాబేస్‌లను సమగ్రపరిచే భౌగోళిక పోర్టల్ అభివృద్ధితో పాటు జియోస్పేషియల్ డేటాబేస్ సృష్టికి %చీ=ూజ% సాంకేతిక మద్దతును %చీఱ=ూూా% బృందానికి అందిస్తుంది.

భువన్ పోర్టల్‌లో ఉన్న %ఱజుజ=% పరిధిలో విపత్తు నిర్వహణ మరియు నీటి వనరుల రక్షణకు సంబంధించిన అన్ని వారసత్వ సమాచారాన్ని ఈ ఒప్పందం ప్రకారం %చీ=ూజ% అందించడానికి సిద్ధంగా ఉంటుంది. కొత్త 'జియోస్పేషియల్ డేటా పాలసీ %-% 2023' కు అనుగుణంగా 'భూనిధి' పోర్టల్‌లో ఉన్న అన్ని చారిత్రక భారతీయ రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహ డేటా %ఱజుజ=% ప్రాంతాన్ని కవర్ చేసే మార్గదర్శకాలు అందుబాటులోకి వస్తాయి.

హై-రిజల్యూషన్ ఉపగ్రహ డేటా, వైమానిక ఫోటోగ్రఫీ, డిజిటల్ ఎలివేషన్ మోడల్స్ మొదలైనవి ఎన్ ఆర్ ఎస్ సీ ద్వారా %చీఱ=ూూా% కు అందుతాయి. ఉపగ్రహం / వైమానిక వనరుల నుంచి సంబంధిత డేటాను తయారు చేయడం, వాటి ఏకీకరణ, అగ్ని నిర్వహణ / పర్యవేక్షణ కు సంబంధించిన సమాచార సేకరణలో హైడ్రాకు ఎన్ ఆర్ ఎస్ సీ నుంచి అందుతుంది. %చీ=ూజ% కి చెందిన 'నేషనల్ డేటాబేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ (%చీఈఐవీవీ%) వెబ్ పోర్టల్‌కు ఉచిత యాక్సెస్‌ను అందిస్తుంది. ఇవి ఇంటిగ్రేటెడ్ ఏరో-స్పేస్ ఆధారిత విపత్తు డేటాను ఉన్న స్థితిలోనే విజువలైజేషన్ చేయడానికి వీలు కల్పిస్తుంది.

ఔటర్ రింగ్ రోడ్ (%ూ==%) వరకు ఉన్న ప్రాంతంతో పాటు %+ఎఱ% చుట్టూ ఉన్న 27 మునిసిపాలిటీలు/కార్పొరేషన్ల పరిధిలో చెరువులు, ప్రభుత్వ భూములు, పార్కులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడానికి ఎన్ ఆర్ ఎస్ సీ %-% హైడ్రా సంయుక్తంగా కృషి చేస్తాయి.

# నిరంతరాయ శ్రమతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జీవితంలో యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి..**

**యవ్వనంలో అందుబాటులో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలి..**

**బొమ్మ విద్యాసంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

నిరంతరాయ శ్రమతో జీవితంలో మనం నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక బొమ్మ విద్యా సంస్థల్లో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యువతకు తమ లక్ష్యంపై స్పష్టత అవసరమని అన్నారు. చిన్నతనం నుంచి ఇతరుల గైడెన్స్ తో మనం ఈ స్థాయికి వచ్చామని, ప్రస్తుతం మనకు ఏం కావాలి, మనం ఏం సాధించాలి అనే ప్రశ్న వేసుకుని ఆ దిశగా ప్రయాణం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. యువత జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, చిన్న, చిన్న సాధనలకు సంతృప్తి చెందవద్దని, శాస్త్రవేత్త అయితే ఇస్రోలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఐటీ రంగంలో ఎదగాలి అనుకుంటే గొప్ప కంపెనీల సీఈఓ స్థాయికి చేరుకోవాలని, ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతమైన స్పెషలిస్ట్ వైద్యులు, మరో నలుగురికి ఉపాధి కల్పించేలా పెద్ద పరిశ్రమ ఏర్పాటు వంటి లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు.

యవ్వనంలో మనకు సంపూర్ణ శక్తి ఉంటుందని, వీటిని సంపూర్ణంగా వినియోగించుకుని గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. జీవితంలో శ్రమ లేకుండా మనకు ఏదీ రాదని, ధైర్యం దృఢ సంకల్పంతో పాటు శ్రమ కలిస్తేనే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఒకే రోజు ఏది సాధించలేమని, ప్రతి రోజు నిరంతరాయంగా కృషి చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయని అన్నారు. యువత కాంపౌండింగ్ కాన్సెప్ట్ పై అవగాహన పెంచుకోవాలని, ప్రతి రోజూ కొంత అదనపు శ్రమ మనం నిరంతరాయంగా పెడితే అద్భుత ఫలితాలు వస్తాయని అన్నారు. మనందరికీ 35 నుంచి 40 సంవత్సరాల వరకు మాత్రమే పని చేసే అవకాశం ఉంటుందని, దీనిని సరిగ్గా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మనం చేసే పని శాశ్వతంగా ఉండి పోతుందని, అదే మనకు గుర్తింపు తీసుకుని వస్తుందని అన్నారు.

మనం గొప్ప స్థాయి చేరుకున్న తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, మన గ్రామాన్ని, ఊర్లను అభివృద్ధి చేసేందుకు మరింత తోడ్పాటు అందించాలని అన్నారు.

ఈ సందర్భంగా ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డా. గంజి వెంకట నారాయణ ను కలెక్టర్ ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బొమ్మ విద్యాసంస్థల చైర్మన్ బొమ్మ రాజేశ్వర రావు, వైస్ చైర్మన్ బొమ్మ సత్య ప్రసాద్, ఇస్రో మాజీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ గంజి వెంకట నారాయణ, సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల, బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిక్షం, బొమ్మ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయ్ భాస్కర్, బొమ్మ అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కిరణ్ జ్యోతి, బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రంజిత్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సన్నబియ్యం సంబరాల్లో పాల్గొనండి

గతంలో 2.80 కోట్ల మందికి దొడ్డు బియ్యం ఇచ్చేవారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇవ్వబోతోందన్నారు. సన్నబియ్యం పథకానికి ప్రజల నుంచి అద్భుత స్పందన వస్తోందని.. పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు ఎక్కడైనా అమలు చేశాయా అని నిలదీశారు. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేసిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. సన్న వడ్లకు బోనస్ చెల్లింపుతో రాష్ట్రంలో సన్నవరి సాగు 25 లక్షల ఎకరాల నుంచి 40 లక్షల ఎకరాలకు పెరిగిందని చెప్పారు.

# అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు..

చెన్నై: వచ్చే ఏడాది జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ (కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ఆన ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ చేయనున్నట్టు చెప్పారు.

అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం ఉండదు

అన్నాడీఎంకేతో ఎలాంటి షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడీఎంకేతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చెప్పారు.

డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్స్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటుచేసుకున్నాయని, తమిళనాడు ప్రజలు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగిన ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్కరణలకు సిద్ధం!

డిస్కమ్ సీఎండీలు ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర పంపిణీ సంస్కరణల కమిటీని వేస్తూ ఇంధన శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా శుక్రవారం జీవో నం.13ను జారీ చేశారు. ఈ కమిటీ ఆర్డీఎస్ఎస్, డీడీజీయూజేవై, ఇతర కేంద్ర పథకాల్లో చేరడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుంది. గిరిజన/ఆదివాసీ ప్రాంతాల్లో విద్యుదీకరణకు ఉద్దేశించిన కేంద్రం డీడీజీయూజేవైను ప్రవేశపెట్టింది. కాగా ఆర్డీఎస్ఎస్‌లో చేరేందుకు డీపీఆర్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపాలి. ఈ పథకం నిబంధనల అమలుకు అంగీకరిస్తూ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు), రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం మధ్య త్రైపాక్షిక ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని 27 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు మినహా మిగిలిన వినియోగదారులందరికీ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించాల్సి ఉంటుంది. దక్షిణ డిస్కమ్ పరిధిలో ప్రీపెయిడ్ మీటర్లకు రూ.4వేల కోట్లు, సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంపు/నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల వృద్ధికి మరో రూ.5,000 కోట్లు ఖర్చవుతుందని అంచనావేశారు. ఉత్తర డిస్కమ్ పరిధిలో ప్రీపెయిడ్ మీటర్లకు రూ.2,800 కోట్లు, మౌలిక సదుపాయాల వృద్ధికి రూ.3,500 కోట్లు కానుందని లెక్కగట్టారు. దేశ వ్యాప్తంగా భారీ నష్టాల్లో ఉన్న డిస్కంలను మళ్లీ లాభాలబాట పట్టించాలన్న లక్ష్యంతో కేంద్రం ఈ పథకాన్ని తెచ్చింది. దీనికోసం ఏటా చార్జీలను సవరించాల్సి ఉంటుంది. దేశ వ్యాప్తంగా రూ.3.03లక్షల కోట్లతో ఈ పథకం అమలును కార్యాచరణను గతంలోనే ప్రకటించింది. ఇందులో రూ.97,631 కోట్లను కేంద్రం అందించనుంది. ఈ పథకంలో చేరితే రాష్ట్రంలోని రెండు డిస్కమ్‌లకు కేంద్రం నుంచి మొత్తంగా రూ.5వేల కోట్ల సాయం అందనుంది.

# లేక్ వ్యూ పార్కులో జ్యోతిరావు పూలే విగ్రహం

పరిశీలించారు. స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వేచేసి విగ్రహ ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికను అందించాలని సీఎం హెచ్ఎండీఏ అధికారులకు ఆదేశించారు. మరోవైపు.. అంబర్‌పేటలోని పూలే చౌరస్తాలో పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సీఎం రేవంత్‌రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు, ఆర్ఆర్ఆర్ పురోగతిపై సీఎం సమీక్ష !

రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్టుకు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్ %-% విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించారని నేపథ్యంలో ఆ పనులపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ సూచించారు.

రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (%చీనూ×%) పంపించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు.

హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించడంపై %చీనూ×% అంగీకరించడం లేదని అధికారులు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సూచించారు.

ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.

ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# పీవీకే 5నందు ఐ ఎన్ టీ యు సి గేట్ మీటింగ్ కు హాజరైన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ -:**

పీవీకే 5మైన్ నందు ఐ ఎన్ టీ యు సి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ అధ్యక్షతన పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిధిగా ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ హాజరైనారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి లో కొత్త మైన్స్ రాకుండా కె సి ర్ ప్రభుత్వం అడ్డుకున్నది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో సింగరేణిలో కొత్త ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీకే 7 ఓ సి, ఎల్లందు లోని పూస పెల్లి ఓ సి కి పర్మిషన్ తీసుకు రావడం జరిగినది అని కార్మిక సమస్యలను పరిష్కారం చేయడంలో కె సి ర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఐ ఎన్ టీ యు సి యూనియన్ విజ్ఞప్తి మేరకు పెండింగ్ లో వున్న డిపెండెంట్ ల వయసును 35 సంవత్సరాల నుండి 40సంవత్సరాలకు పెంచడం జరిగినది. సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలను పెంచడానికి 33%జి ఓ ను తీసుకు రావడం జరిగినది. ఈ జి ఓ ద్వారా అనేక మంది మహిళలు ఉగ్యోగాలు పొందడం జరిగినది. అదేవిదంగా 33%లాభాల వాటాను కార్మికులకు పంచడమే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు ఐదువేలు ఇప్పించడం జరిగినది. ఈ విదంగా కార్మికులకు అవసరమైన అనేక మంచి కార్యక్రమాలు చేయడం జరిగినది. సింగరేణిలో పెండింగ్ లో వున్న పేర్ల మార్పిడి, సొంటింటీ కల, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను కార్మికులకు యాజమాన్యమే చెల్లించడం తదితర సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తామని కార్మికులకు తెలపడం జరిగినది.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ పీవీకే 5లో ఏర్పడ్డ ప్రామోషన్స్ ఖాళీలను కాలయాపన చేయకుండా త్వరగా భర్తీ చేయాలనీ కోరడం జరిగినది. వీకే ఓసీ పర్మిషన్ వచ్చింది కాబట్టి కేజీఎం ఏరియాలో ఏర్పడ్డ ఖాళీలను పీవీకే 5లో వున్న సీనియర్ కార్మికులతో భర్తీ చేసి బేసిక్ ప్రొడక్షన్ ఇవ్వాలని, అదేవిదంగా కేజీఎం ఏరియా,లో ఓ సి మరియు డిపార్ట్మెంట్ లో ఏర్పడ్డ ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ ఖాళీలను, అదేవిదంగా కార్పొరేట్ లో మెయిన్ వర్క్ షాప్, సెంట్రల్ వర్క్ షాప్, సివిల్ డిపార్ట్మెంట్ లో ఏర్పడ్డ ఖాళీలను పీవీకే 5టెక్నీషియన్స్ తో భర్తీ చేయాలనీ, కార్మికులకు డ్యూటీలో దెబ్బలు తగిలితే రిపోర్ట్ రాసి హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ సమావేశంలో అనేక మంది కార్మికులు ఐ ఎన్ టీ యు సి లో చేరడం జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు హాజరైన ఐ ఎన్ టీ యు సి నాయకులు ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు నర్సింహా రెడ్డి, త్యాగరాజన్, వికాస్ కుమార్,ఆల్ బర్ట్, భీముడు, ఎస్ కె గౌస్,కాల్వ నాగభూషణం, బూటుక రాజేశ్వర్ రావు, సకినాల సమ్మయ్య, మల్లారపు కొమరయ్య, పోశం శ్రీను,జీదుల రాజేశ్వర్ రావు,కె జి శ్రీనివాస్, సైమన్, కల్వల శ్రీనివాస్, ఎం. కనకారావు, నాగార్జున, జి. నవీన్, సాయి ప్రసాద్,పిట్ సెక్రటరీ లు సత్తార్,మోహన్ రెడ్డి,నటరాజ్, చెనిగరపు కుమార్, లెనిన్,వల్లాల సంబమూర్తి, రామ్మోహన్ రావు,వై. శంకర్, ఘన్ శ్యామ్, సీతారాం, వీరన్న, భాను, సిల్ వెరీ. రామస్వామి, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, సిల్ వెరీ వెంకటేష్, కృష్ణమూర్తి, మధుసూదన్, కాసార్ల సమ్మయ్య, ప్రభాకర్, నర్సింగ రావు, రాజేష్ చారి, వెంకటస్వామి, శ్రీరామ్, పప్పుల వినయ్, రాంబాబు, రాజ్ కిరణ్, నరేష్, ప్రశాంత్, వినయ్, సంతోష్,తీగల. శ్రీనివాస్, రోహిత్, శివకుమార్, రఘురామ్, పవన్ కుమార్ ఎండీ. జమీర్ ఖాన్, అభిషేకం, సకినాల రవి, అప్పలరాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం





## -రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ :**

మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బండారి శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. పూలే, పూలే సతీమణి సావిత్రిబాయి పూలే దేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని గుర్తు చేశారు. పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసం భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించిన గొప్ప సామాజికవేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ల కార్పొరేటర్లు అర్చన జయప్రకాశ్, సంగీత గౌరీ శంకర్, తోకల శ్రీనివాస్ రెడ్డి, గుడిమల్కాపూర్, నార్సింగి వ్యవసాయ కమిటీల చైర్మన్లు తలారి మల్లేష్, వేణు గౌడ్ లతోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు,బీసీ సంఘాల నేతలు, ఉద్యోగ సంఘాల నేతలు స్థానిక ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 11/అక్షరం లీగల్ న్యూస్ -**

: కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ కాన్ఫరెన్స్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన మహత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ప్రసంగిస్తు మహత్మ జ్యోతిరావు పూలే ఆధునిక సామాజిక ఉద్యమ కారుడు అని మహత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మారపాక రమేష్, కిలారు పురుషోత్తం, కటకం పుల్లయ్య, యసా యుగేందర్ తదితరులు ప్రసంగిస్తు మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపి కృష్ణ, కార్యదర్శి మాధవ రావు, కార్యవర్గ సభ్యులు పార్వతి, రమేష్, చిన్ని కృష్ణ, అరుణ్, సినియర్ న్యాయవాదులు పురుషోత్తమరావు, బాబురావు, ఉదయ్ భాస్కర్, మనోహర్ రావు, రమేష్ కూమార్ మక్కడ్, కొదుమురి సత్యనారాయణ, విజయ భాస్కర్ రెడ్డి, సాదిక్ పాషా, కామేష్, సునీల్, సామంత్, అనుదీప్, అన్నపూర్ణ, శాంత, నీలావేణి, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

**మెదక్, నర్సాపూర్, ఏప్రిల్, 11 ( అక్షరం న్యూస్):**

మెదక్ జిల్లా హత్నూర మండలంలోని మండల కేంద్రంలో ఘనంగా జ్యోతి రావు పూలే జన్మదినం వేడుకలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తహసీల్దార్ పర్వీన్ షేక్ , డిప్యూటీ తహసిల్దార్ దావుద్ , బి ఎస్ పి జిల్లా నాయకులు శాంతి కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన నాయకులు పెంటయ్య సిబ్బంది ఇస్మాయిల్ బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## అణగారిన వర్గాలకు అక్షరజ్యోతి పూలే.

**జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శం.**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఎప్రిల్ 11/అక్షరం న్యూస్ - :**

అణగారిన వర్గాలకు అక్షర జ్యోతిలా మారిన మహనీయుడు మహాత్మా జ్యోతి రావుపూలే అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలే 198వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కామేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని పూలే భావించారని, అక్షరాలను ఆయుధంగా చేసుకుని అణగారిన వర్గాల విద్యాభివృదికి కృషి చేశారని, సమసమాజ స్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు. పూలే సంఘ సంస్కరణలు తీసుకువచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. తనతో పాటు తన సహచరురాలు సావిత్రిభాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిని చేశారని, పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు.మహిళల హక్కులు,విద్యా బోధన,సతీ సహగమనికి వ్యతిరేకంగా పోరాడి స్త్రీలకు పునర్వివాహలు జరిపించారన్నారు. నేటి యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్,అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాలల్లో ముందుకు రావాలి

**రానున్న ఎన్నికల్లో యువతకే ఎక్కువ అవకాశాలు:మాజీ మంత్రి కె.టి.ఆర్**

**వరంగల్ జిల్లా/హైదరాబాద్/అక్షరం న్యూస్**

:పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహన అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాదులో తెలంగాణ భవణంలో మర్యాదపూర్వం కలవడం జరిగింది.ఈ సందర్బంగా మాట్లాడుతు భవిష్యత్తు యువతతే అని అన్నిరంగాల్లో యువత ముందుకు రావాలని కమిట్మెంట్ తో సిన్సియర్ గా పనిచేస్తే మంచి అవకాశాలు వస్తాయని వారు అన్నారు.కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పార్టీ ఎప్పటికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని కే. టీ.ఆర్. అన్నాడు. ఈనెల 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ రాజతోత్సవ సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, జున్న రాజు యాదవ్ బొమ్మాల శంకర్ పాల్గొన్నారు.



## మంచినీటిని అందించడంలో ప్రభుత్వం వైఫల్యం

**-బీజేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ :**

మంచినీటిని అందించడంలో కాంగ్రెస్ పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి బాలాజీ నగర్, ఇండస్ వ్యాలీ, కేకే నగర్, హిమాయత్ సాగర్ లో శుద్ధి చేసిన నీరు అని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం పట్ల ఆయన అభ్యంతరం తెలిపారు. ఇటీవల సాయి బాలాజీ నగర్ లో అపరిశుభ్రంగా, కలుషిత నీళ్లు వస్తున్నాయని గుర్తించడంతో మేనేజర్ ను పిలిపించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా రావులకోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ.. అపరిశుభ్రంగా ఉన్న నీటి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. గతంలో తాను సాయి బాలాజీ నగర్ పర్యటన వెళితే ఈ రంగు నీటి సమస్యను గుర్తించి నాడే ప్రశ్నించానని, కానీ కాంగ్రెస్ నాయకులు బురద జల్లుతున్నారని తమపై ఎదురు దాడి చేసినట్లు మండిపడ్డారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. లేదంటే బీజేఎంసీలో ధర్నా చేయడంతో పాటు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

## బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు పూలే

**మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ :**

మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన కులాల కోసం, స్త్రీ విద్య, మహిళా సాధికారత లక్ష్యంగా బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్లో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో అసమానతలు తొలగించి అందరికీ సమన్వయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం కలగాలని, నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని నేటి యువత తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కుమార్, లక్ష్మి, నాయకులు, గుట్టమీది రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ ఒకటవ వార్డులో మంచినీటి సమస్యను పరిష్కరించాలి

**-జలమండలి ఎండీని కోరిన మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు శివసాయినగర్, వెంకటేశ్వర్ నగర్ లలో ప్రజలు మంచినీటి సరఫరాలో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె అశోక్ రెడ్డికి వివరించారు. సమస్యకు పరిష్కారం చూపి నీటిని అందించాలని కాలనీవాసులతో కలిసి ఎండీని ఆయన కోరారు. ఈ మేరకు ఎండీకి వినతిపత్రాన్ని అందజేసి సమస్యకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలు ఏళ్ల తరబడి నీటి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. డ్రైనేజీలు, సిసి రోడ్లు వేయడంతో ముందుగానే వాటర్ కనెక్షన్ క్యాన్ నెంబర్ తీసుకొని మంచినీటి బిల్లులు వేస్తున్నారన్నారు. కానీ మంచినీరు రాకపోవడం చాలా ఆవేదన కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరడంతో ఎండీ సానుకూలంగా స్పందించి మరో 15 రోజుల్లో మంచినీటిని అందిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ కాలనీ ప్రెసిడెంట్ రమణారెడ్డి, రామారావు, రమేష్, సాగర్, వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న హైకోర్టు న్యాయవాది

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్:**

హైకోర్టులో న్యాయవాదిగా కీలకబాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీసమా జంపట్లతనకున్న బాధ్యతను చాటుకున్నా రు హైకోర్టు న్యాయవాది సయ్యద్ ఫిరోజ్ అహ్మద్.ఆయన తాజాగా మరోసారి రక్తదా నం చేసితన మానవత్వాన్ని చాటుకున్నా రు ఇది ఆయన చేసిన 21వ రక్తదానం కా వడం విశేషం శుక్రవారంకామారెడ్డి జిల్లా కేం ద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో భవానిపేట్ గ్రామానికి చెందిన భూరెడ్డి లత డెలివరీ ఆ పరేషన్ నిమిత్తం అత్యవసరంగాఓ పాజిటి వ్ రక్తం అవసరం ఉండగా ఆయన ముం దుకు వచ్చి రక్తాన్ని అందచేసారు ఆయన తోపాటు ఆరేపల్లి గ్రామానికి చెందిన సిహె చ్ రవి కూడా ఒక యూనిట్ రక్తాన్ని అందిం చారు ఈ కార్యక్రమంలో రక్త దాతల సమూ హ అధ్యక్షుడుమొహమ్మద్ జమీల్ అహ్మద్ ఎడ్లరాజు సుంకరి సాయిలు ఉద్యంబాలరా జు రాము కె బిఎస్ సిబ్బంది పాల్గొన్నారు



# నీళ్లు రాక ఎండిపోయి చెట్లు పెరిగిన రాగంపేట డీ -83/ఎ కాలువ

-ప్రభుత్వ చేతగానితనంతో సాగునీళ్లు ఇవ్వక
-చేతికి వచ్చిన పంట రైతు కండ్ల ముందే నష్టపోయే దుస్థితికి తెచ్చారు
-రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి...
-రాగంపేట లో పంట పొలాలను స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి
-పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి





చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్)
చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో సాగునీళ్లు లేక చేతికి అందించిన పంట రైతుల కళ్ళముందే నష్టపోయే దుస్థితి వచ్చిందని , వందల ఎకరాల్లో నేడు పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి వచ్చినా కూడా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వానికి కనిపించడం లేదా అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. చొప్పదండి మండలం రాగం పేటలో నీళ్లు లేక పంట నష్టపోయిన ప్రాంతాలను, సమస్యలతో కొట్టుమిటాడుతున్న ఇరిగేషన్ ప్రాంతాలను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణుల తో కలిసి పరిశీలించి మాట్లాడారు. ప్రధానంగా రాగంపేట గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములు ఎల్లంపల్లి పైప్ లైన్ స్లోయిస్ ద్వారా 200 ఎకరాల కు , శనగకుంట, పుల్లయ్యకుంట వంటి కుంటలు నింపడం ద్వారా దాదాపు 550 ఎకరాల భూమి కి సాగు నీళ్లు వినియోగమయ్యే పరిస్థితి ఉందని, అలాగే భూగర్భ జలాలు పెరిగి , కుంటల కింద ఉన్న కాలువలు ద్వారా నీరు అంది సాగయ్యే భూములు ఉన్నాయన్నారు. రాగంపేట శివారులో ఉన్న ఎల్లంపల్లి పైప్ లైన్ స్లుయిస్ చెడిపోయిందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి రైతులు సాగునీటి కష్టాలు తీర్చాలని , రాగంపేట గ్రామానికి చెందిన స్థానిక బిజెపి నేత , ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి మండల పరిషత్ సమావేశంలో ప్రస్తావించినా, స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించినా కూడా నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు.

ముఖ్యంగా ఎల్లంపల్లి కి సంబంధించిన గేట్ వాల్వ్ రిపేర్ చేయించడానికి నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో చేతికి అంది వచ్చిన పంటను రక్షించుకోలేక నేడు రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. రాగం పేటలో కోమటికుంట పుల్లయ్యకుంట కింద ఉన్న 500 ఎకరాల పొలాలలో సుమారు 30 ఎకరాల వరకు బీడు భూములుగా మారిపోయాయని ,
మరో మూప్పై ఎకరాలలో నీరందక పంటలుపూర్తిగాదెబ్బతిన్నాయన్నారు.. మిగిలిన వరి పొలాలు బావులలో ఉన్న నీరు సరిపోక 50% దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదనిచెప్పారు.ప్రధానంగాఎల్లంపల్లి పైప్ లైన్ గేట్ వాల్ రిపేరు చేయకపోవడంతో 500 ఎకరాల పంట నష్టం జరగడమే కాకుండా, స్థానికంగా రాగంపేట ఎస్సీ కాలనీ తో పాటు సగం గ్రామానికి నీరు అందించే కోమటికుంట లోని మంచినీటి బావి లో నీటిమట్టం తగ్గిపోయిందని, వేసవిలో తాగునీటికి గడ్డ కాలం ఎదురయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తక్షణ చర్యలు చేపట్టాలని, రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు స్థానిక మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, ఆదిచర్ల రాజు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మండల బీజేపీ అధ్యక్షులు మొగిలి మహేష్, మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ ఉపసర్పంచ్ కిట్టు గౌడ్ , బిజెపి మాజీ మండలాధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, సింగిరెడ్డి భూమిరెడ్డి, పాకాల మహేష్, గుండె వెంకటేష్, గసిగంటి రవి, గంగరాజు, మునీందర్, రాములు, బద్దెనపల్లి తిరుపతి రాజయ్య ,కనకయ్య, నందనవేని కొమురయ్య , సాదుల రమేష్, ఫోలోజు వెంకటరమణ, రాజు,నర్సయ్య, ఎల్లయ్య, లంబడిపల్లి అంజయ్య, మల్లయ్య,నసర్ మొహమ్మద్ కుక్కల అంజయ్య, జక్కుల అంజయ్య ,గుంట ఐలయ్య, తాళ్లపల్లి రవి కనకట్ల శ్రీనివాస్ ఇరుకుల్ల రాజకుమార్ తమ్మెర రాజు తదితరులు పాల్గొన్నారు.

# సహకారసంఘం ఆధ్వర్యంలో రుణ ఉత్సవాలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్:
నిజామాబాద్ జిల్లా ఎన్ డి సి సి ఆదేశాల మేరకుఎల్లారెడ్డి మండల కేం ద్రంలోని గండిమాసానిపేట సొసైటీ పరిధి లో శుక్రవారం రుణ ఉత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఎన్ డి సి సి బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ ఫీల్డ్ ఆఫీస ర్ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరుణఉత్సవాలలో భా గంగా రైతులకు ఒకవిధానికి కర్షక మిత్రలో భాగంగా రెండు లక్షల రూపాయల చొప్పు న రుణ సౌకర్యం కల్పించపడుతుందని అ లాగే గోల్డ్ లోన్ ఒక తులానికి 60 వేల రూ పాయల రుణసౌకర్యం కల్పించబడుతుం దని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ సీ ఈఓ విశ్వనాథం సొసైటీ సిబ్బంది తదితరు లు రైతులు పాల్గొన్నారు

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి
సామాజిక అసమానతలను తొలగించడమే పూలే ఆశయం..
జ్యోతిబా పూలే స్ఫూర్తితో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు..
కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం..
మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)
చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలకు కూడా పూలే స్ఫూర్తిగా నిలిచారని అదనపు కలెక్టర్ తెలిపారు. రిజర్వేషన్లకు ప్రాతిపదిక వేసింది కూడా పూలే అని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరం అయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని, బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహిళల విద్యకు జ్యోతిబా పూలే ప్రత్యేక కృషి చేశారని, ఆయన భార్యకు ఉన్నతమైన స్థానం కల్పిస్తూ ఆ రోజుల్లోనే సమానత్వం చూపించారని, భర్త ఆశయాలకు జీవితాంతం కృషి చేస్తూ మహిళలను విద్యావంతులు తయారుచేయడంలో సావిత్రిబాయి పూలే నిమగ్నమయ్యారని అదనపు కలెక్టర్ తెలిపారు.

జ్యోతిబా పూలే స్ఫూర్తితో మెరుగైన విద్య అందించేందుకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకున్నామని, విద్య కరికులంలో మార్పులు రావాలని దేశంలోని మహనీయుల జీవిత చరిత్ర వివరాలను చేర్చాలని అదనపు కలెక్టర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా వివిధ సంఘ నాయకులు మాట్లాడారు.

అంతకుముందు అదనపు కలెక్టర్, శ్రీ శ్రీ సర్కిల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి. జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత,
ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జి అయితగాని శ్రీనివాస్ గౌడ్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమాచార్యులు, దాసరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, దొడ్డి కొమురయ్య సినీ నిర్మాణ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కె.రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లూరి యాదవ్, ఎంబీసీ రాష్ట్ర కో కన్వీనర్, దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ షకీన, తెలంగాణ యాదవ సంఘం అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ఉద్యోగులు, సాంస్కృతిక సారధి కళాకారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జ్యోతీ రావ్ పూలే జయంతి

-చొప్పదండి అంబేద్కర్ చౌరస్తా లో జరిగిన
-జ్యోతీ రావ్ పూలే 198 వ జయంతి కార్యక్రమం

చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 11( అక్షరం న్యూస్)
అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కదారి గంగరాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతోత్సవ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తూరి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ , అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అరవింద్ , మాజీ కౌన్సిలర్ కొత్తూరి మహేష్ ,నాయకులు మాచర్ల వినయ్,అంబేద్కర్ యువజన సంఘం మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ , సంబోజి శేఖర్,మాజీ వార్డు సభ్యులు కల్లెపల్లి కనకయ్య మాజీ , కల్లెపల్లి మధు, రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య, కదారి రాజలింగం తదితరులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడుగా ఎంతో ప్రఖ్యాత ఆదరణలు పొందారని అన్నారు.

పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సాతర జిల్లాలో జన్మించడం జరిగిందని,. వారి తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవారు, పీష్వా పరిపాలన కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల ఇంటి పేరు పూలే గా మార్పు చెందిందని,పూలే కి సంవత్సరం రాకముందే తల్లిగా తనువు చాలించడం జరిగిందని, 7 సంవత్సరాల వయసులో మరాఠీ పాఠశాలలో విద్య అభ్యసించాడని%ఖ%తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సహాయంగా చేసేవాడు. అతి తక్కువ కాలంలో పాఠశాల బందు చేసిన కూడా పుస్తక పఠనం మీద ఆసక్తి తగ్గకుండా ప్రతిరోజు నిత్య ఉపకరించే ముందు ఒక గంట సమయం వరకు చదువుకునేవాడు. జ్యోతిరావు గారికి చదువు పట్ల ఉన్న ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ప్రక్కనే ఉన్న క్రైస్తవ పెద్దమనిషితో జ్యోతిరావు తండ్రిని ఒప్పించి మిషనరీ స్కూల్లో విద్యాభ్యాసము కొనసాగేలా చేశారు. లిక్షోతిరావు గారికి చిన్నప్పటినుండి శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజీ, జార్జ్, వాషింగ్టన్, జీవిత చరిత్రలు



ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి నాయకత్వ లక్షణాలు అలవాటు పడ్డాయి. థామస్ రచించిన మానవ హక్కులు అనే పుస్తకం అతని ఆలోచనను ప్రభావితం చేశాయి అని వక్తలు పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో వద్దూరి శ్రీనివాస్,కొత్తపెల్లి చింటూ,కనకం శ్రీనివాస్, దీకొండ హరీష్,పెద్దెల్లి అనిల్, సొమిడి అభిషేక్ , కొత్తూరి దినేష్ , కల్లెపెల్లి అనిల్,అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు కదారి శంకర్,మాజీ పట్టణ అధ్యక్షులు వద్దూరి నరేష్ గారు,మాజీ సర్పంచ్ తోడేటి దేవిద్,,మాజీ ఎంపిటిసి వద్దూరి శోభన్ బాబు,అంబేద్కర్ సీనియర్ నాయకులు కోలాపురి ప్రభాకర్, కల్లెపల్లి రాజేశం,కొత్తూరి శ్రావణ్,,ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ కొండలో జ్యోతి రావ్ పూలే జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

-పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్)
బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా మండలంలోని ఆర్నకొండ గ్రామంలో వారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసిచొప్పదండి శాసన సభ్యులు డా. మేడిపల్లి సత్యం పూల మాల వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే కుల వివక్ష, లింగ అసమానతల వంటి సామాజిక అన్యాయాల గురించి పోరాడటమే కాకుండా భారత దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిన మహనీయుడన్నారు. ఇట్టి కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ %ఊ%మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మినుపాల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, వల్లాల కృష్ణహరి, మునిగాల చందు, తోడేటి దేవిద్, ముద్దసాని రంగన్న,కదారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, చీకట్ల కుమార్, జక్కుల అనిల్, గడమల గంగారం, చిలుముల స్వప్న, మచ్చ రమేష్, సొమిడి శ్రీనివాస్, గర్వకుర్తి సునీత, జరుకుళ్ళ సంతోష్, మారం శ్రీనివాస్,పెద్ది రాజేందర్, నిట్టు వేణు, చీకట్లగంగరాజు, కోలాపూరి శ్రీకాంత్, ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ - కొత్వాల

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)
రాష్ట్రంలో ఇటీవల ప్రారంభమైన సన్న బియ్యం పథకం పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం కొత్వాల తో పాటు గ్రామస్తులు సన్నబియ్యం లబ్ధిదారుని ఇంటిలో సహ పంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం భేషుగ్గా వుందనీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లికొత్వాలలో తో పాటు కాంగ్రెస్ నాయకులను గ్రామస్తులు సన్మానించారు. తమకు అతిథ్యమిచ్చిన కామాచారి దంపతులను కొత్వాల శాలువా పూల దండలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రజలు జేజేలు కొడుతున్నారని అన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పథకాలకు ప్రజలు మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్ టి ఏ మెంబర్ బాదర్ల
జోషి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బ్రహ్మచారి, కామాచారి, బండి ఉదయ్, కుమార్, షేక్ బాషా, దప్పు రాము, కవిత, సరోజిని, రాములమ్మ, జలందర్, కుమార్‌లి తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ :
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేసేందుకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ యాదవ్ మిత్ర కాలనీకి చెందిన రవికుమార్ కు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలో అర్హులైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, నాయకులు గోకరి సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ :
మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్, ఎంజేపీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి వినోద్ అన్నారు. వట్టినాగులపల్లిలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని ఎంజేపీ యూత్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బక్కని రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలే ఆదర్శనీయుడని, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బక్కని సాయి, బిఆర్ఎస్ పార్టీ 2 వ వార్డు ప్రెసిడెంట్ యూత్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా సిసి రోడ్డు పనులు

### - పట్టించుకోని ఏఈ

**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 11 ((అక్షరం న్యూస్))**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బత్తలపల్లి గ్రామంలో నేతకాని కాలనీలో సీసీ రోడ్డు 100 మీటర్ల లకు 5 లక్షల రూపాయలు మంజూరు అయింది అయితే కాంట్రాక్టర్ ఏఇ కుమ్మక్క రు ప్రజలకు ఉపయోగపడకుండా రోడ్డు పగిలిపోతుంది పని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు దీనిపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు కోరారు

## ఎల్లమ్మ తల్లిని మొక్కు తీర్చుకున్న

### రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నూతనంగా నిర్మించబడిన ఎల్లమ్మ తల్లిని మెంబర్ అఫ్ పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మొక్కు తీర్చుకున్నారు. శుక్రవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఎల్లమ్మ తల్లి సందర్శించుకుని ఆయన మాట్లాడారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టడం సంతోషకరమన్నారు. రామగుండం బీసీ యువజన సంగం అధ్యక్షులు గున్నాల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగు అనుమంతు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, కోట రవి గౌడ్, సురేందర్ గౌడ్ సిరిశెట్టి తిరుపతి గౌడ్ బిందె నాగభూషణం మార్చిడి మహేందర్ గౌడ్ ఆంజనేయులు జనార్దన్ గౌడ్ మడ్డి శ్రీనివాస్ సంతోష్ గౌడ్ గౌడ్ విక్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ఓదెల గ్రామానికి చెందిన రవీంద్రా చారి ఎంపిక



**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్)**

అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ఓదెల గ్రామానికి చెందిన యువ కవి బ్రాహ్మణులపల్లి రవీంద్ర చారి కి అవకాశం లభించింది తెలుగు భాషకు పట్టాభిషేకం తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవ సందర్భంగా తెలుగు భాష అంతర్జాతీయ సదస్సు, కవి సమ్మేళనం మే 8 హైదరాబాద్ శ్రీ త్యాగరాజ గానసభలో జరిగే కవి సమ్మేళనాని కి ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు యువ కవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్ల పల్లి రవీంద్రా చారి నీ ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు పి బడే సాబ్ , డాక్టర్ వి జయ ప్రకాష్ సమన్వయకర్త వాట్సాప్ ద్వారా శుక్రవారం ఆహ్వాన పత్రిక పంపినారు. ఈ వార్షికోత్సవ కవి సమ్మేళనం లో కవిత వినిపించనున్నట్లు తెలిపారు సంస్థ నిర్వాహకులకు రవీంద్ర చారి కృతజ్ఞతలు తెలిపినారు.

## మార్కెట్ యార్డులో జొన్న పంట కొనుగోలు ప్రారంభం



**మద్నూర్ / ఏప్రిల్ 11(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డులో జొన్న పంటను కొనుగోలు ప్రారంభించడం జరిగిందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ తెలిపారు. శుక్రవారం రోజున జొన్న పంట కొనుగోలు కేంద్రాన్ని సూసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ ప్రారంభించడం జరిగింది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ మాట్లాడుతూ రైతులు పండించిన జొన్న పంటను నేరుగా మద్నూర్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రంలో గిట్టుబాటు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రంలో ఒక క్వింటల్ జొన్నలకు 3,371 మద్దతు ధర ఉన్నదని తెలిపారు. దళారులకు అమ్ముకొని మోస పోవడం కంటే గిట్టుబాటు ధర తో ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తున్న కేంద్రంలో అమ్ముకొని లాభర్జనలు పొందాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ సహకారం తో ఉమ్మడి మండలాల్లో ప్రభుత్వం ద్వారా వరి, జొన్నలు, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతన్నలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారికి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. 3 రకాల పంటల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడం తో రైతన్నలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు రైతన్నలు తెలిపారు. ఆయా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడం తో రైతన్నలకు గిటగుబాటు ధర తో పాటు వారికి రవాణా సౌకర్యం సులభతరం కావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే రైతన్నలకు మేలు కలుగటం జరుగుతుందని తెలిపారు. జొన్న పంట కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, చౌలవార్ హన్మాండ్లు, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, సొసైటీ సెక్రెటరీ బాబు రావు, రైతన్నలు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు

# మహాత్మ జ్యోతిబా పూలే

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**సామాజిక అసమానతనలు తొలగించడమే పూలే ఆశయం**
**జ్యోతిభా పూలె స్పూర్తి తో మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు**
**ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలి**
**కుల వివక్ష నిర్మూలనతో నవ సమాజ నిర్మాణం సాధ్యం**
**మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ - 11 అక్షరం న్యూస్**

చదువు తోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య మ ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఒక రాత్రిలో అనూహ్యమైన మార్పులు రానప్పటికి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నిదానంగా స్పష్టమైన మార్పు కనిపిస్తుందని, మెరుగైన విద్యాబోధన అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాలలో వచ్చిన వక్తలు అడిగిన వివిధ అంశాలను అధికారులు సంపూర్ణంగా వివరించాలని, మహనీయుల ఆశయాల సాధన కోసం, సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను చివరి అర్హుల వరకు అందే విధంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాశ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఎన్. శంకర్, వివిధ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారతకు పాటుపడిన ధీరుడు జ్యోతిరావు పూలే

**ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 11(అక్షరం న్యూస్)**



జ్యోతిరావుపూలే అన్నగారిన వర్గాల అభ్యున్నతికి మరియు మహిళా సాధికారతకు పాటుపడిన ధీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు సందర్భంగాఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ దగ్గర బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి ,సామాజిక తత్వవేత్త , నవయుగ వైతాళికుడుమహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా పూలే ఫోటోకి పూలతో ఘనంగా నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకుడు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా మాట్లాడుతూ 1827 ఎప్రిల్ 11న జన్మించిన పూలే కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన సంఘసంస్కర్త అని బడుగు , బలహీన వర్గాల హక్కుల సాధనకై పరితపించిన యోధుడు అని అణగారిన వర్గాల అభ్యున్నతికి , మహిళా సాధికారతకు పాటుపడిన ధీరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు...స్త్రీ అంటే వంటిటి కుందేలు అని భావించే ఆరోజులో పూలే ఆడపిల్లల చదువుల కొరకు పోరాడారు అని తన సతీమణి సావిత్రి బాయి పూలే విద్యనభ్యసించిడానికి స్వయంగా ప్రోత్సాహించారు అని అన్నారు...అలాగే అంటరాని తనం అమానుషం అని కుల మత రహిత సమాజం కోసం ఎంతో కృషి చేశారు అని కొనియాడారు...ఎక్కడ కులం పేరిట , మతం పేరిట అసమానతలు లేకుండా సమమాజం ఉంటుందో అక్కడ అభివృద్ధి సాధ్యమని చాటి చెప్పిన ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు గార్ల నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధి కోసం తమ వంతు ప్రయత్నం చేస్తునం అని అన్నారు... ఈ కార్యక్రమంలో కసారపు ఐలయ్య గౌడ్ సాతూరి రాజేశం , జంగం కోమరయ్య , కందుల అశోక్ , మేర శంకరయ్య , మల్లారెడ్డి , అసరి ఎర్రయ్య , కోమరయ్య , అంజయ్య , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు... తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బాపూలే ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి...

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్.11**



హక్కుల కోసం పోరాడిన మహాత్మా జ్యోతి బాపూలే బలహీన వర్గాలకు ఆత్మ స్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహానీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.
శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జ్యోతి వెలిగించి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ తో పాటు వివిధ సంక్షేమ సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి బాపూలే జీవిత చరిత్రను వివరిస్తూ సాంస్కృతిక సారథి కళాకారులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహానీయుడు మహాత్మా జ్యోతి బాపూలే అని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతి భాపూలేను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక భారతీయుడి బాధ్యత అని అన్నారు. ఈ కార్యాక్రమంలో బి.సి. డెవలప్మెంట్ అధికారి ఎం. నరసింహస్వామి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి విజయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు మదన్ మోహన్, వినోద్, అంబేద్కర్ సంఘాల నాయకులు కామా సంజీవరావు, కిషన్ నాయక్ బోడ లక్ష్మణ్ నాయక్, పొన్నాల యుగంధర్, చిత్తారి సోమన్న, సూర్య ప్రకాష్, సాయికుమార్, పిండ్రాల రాందాస్, మంద శశి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఐఎన్టిసి అధ్యక్షునిగా ఎన్టిపిసికి చెందిన భూమల్ల చందర్ నియామకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకుడుగా గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న భూమల చందర్ ను పెద్దపల్లి జిల్లా ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఆయనను శుక్రవారం ఎన్టిపిసి టౌన్షిప్లో ఐఎన్టీయూసీ అనుబంధ గుర్తింపు యూనియన్ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నేతలు వేముల కృష్ణయ్య ఆరేపల్లి రాజేశ్వర్ ఘనంగా సత్కరించారు. చందర్ 1991 నుండి అనేక సంఘాలలో పనిచేశారు.
1991లో ట్యాక్సీ డ్రైవర్ గా పని చేస్తూ టాక్స్ డ్రైవర్ ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత ఎన్టిపిసి ఆస్ట్రాంకర్ల క్లీనర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగ తన విధులు నిర్వహించారు. అలాగే 2010 నుండి ఐఎన్టీయూసీ ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్నాను ఎన్టిపిసి కాంట్రాక్ట్ లేబర్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. చందర్ చేస్తున్న కృషిని గుర్తించి బాబర్ సలీం పాషా ఆయనను జిల్లా అధ్యక్షునిగా సిఫారసు చేశారు. ఈ మేరకు పెద్దలు డాక్టర్ సంజీవరెడ్డి ఆల్ ఇండియా ప్రెసిడెంట్. అజిత్ రెడ్డి. చంద్రశేఖర్ ర్ డి వాళ్ల సహకారంతో నాకు పెద్దపల్లి డిస్టిక్ ప్రెసిడెంట్ గా ఎన్నుకొని ఆ పత్రం నాకు అందజేసిన పెద్దలకు అందరికీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నేను నెల రోజుల్లో బాడీ కమిటీ వేసి పెద్దలను బాబా సలీం పాషా గారిని తీసుకొని సంజీవరెడ్డి గారిదగ్గరికి తీసుకెళ్తాం.ధన్యవాదాలు తెలియజేస్తాం... పెద్దపల్లి డిస్టిక్ కార్మిక సోదరులకు సోదరీమణులకు అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు ఇట్లు పెద్దపల్లి డిస్టిక్ ప్రెసిడెంట్ ఐఎన్టీయూసీ.. భూమల్లచందర్ ఎన్టిపిసి రామగుండం. నాకు సహకరించిన పెద్దలకు చిన్న లకు అందరికీ పేరుపేరునాఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా రామగుండం పారిశ్నాక ప్రాంతంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షునిగా అనేకమంది ప్రముఖ నాయకులు పనిచేశారు.

# రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొర్రీలు లేకుండా తక్షణమే కొనుగోలు చేయాలి..

### కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన రెడ్డి

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11/తల్లాడ (అక్షరంన్యూస్)**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రైతుల వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను దర్శించే భాగంలో ఈరోజు ఖమ్మం జిల్లాలోని పలు వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు సారధ్యంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన రెడ్డి తల్లాడ మండలంలోని తల్లాడ వరి కొనుగోలు కేంద్రాన్ని దర్శించి రైతుల బాగోగులను తెలుసుకున్నారు.. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వరి ధాన్యం ఎక్కడకక్కడే కుప్పలు రాసులుగా జిల్లా వ్యాప్తంగా కనపడుతున్నాయని అన్నారు ప్రభుత్వం చెప్పినట్లుగా కొనుగోలు ఏమో మాత్రం చేయడం లేదని ధాన్యం ఎక్కడకక్కడే రాశులు పేరుకొని పోయాయని కొనుగోలు కాకా రైతులు కల్లాలలోనే ఎండ వేడిమికి కొట్టుమిట్టాడుతూ పడిగాపులు కాస్తున్నారని రైతులవ్యద వర్ణనాతీతంగా ఉందన్నారు తల్లాడ లో పరిస్థితి మరీదమనేయంగా ఉందని అన్నారు తల్లాడ కేంద్రములో పలు రైతులతో మాట్లాడినారు గత 18 రోజుల నుంచి రైతులు ఎండబోస్తూ తేమశాతం 10 లోపు ఉన్నప్పటికీ కూడా తాలుపేరుతో కొర్రీలు



చెబుతూ కాటా వేయుటలేదని రైతులు తెలిపారు ఈ విషయాన్ని తహసిల్దారు గారితోనూ సొసైటీ సీఈఓ తోను మాట్లాడి తక్షణమే ఈ ధాన్యాన్ని కాటాలు వేయించాలని తెలిపారు రైతులు ఇన్ని రోజులు కల్లాలలో పడిగా పలు కాస్తుంటే ఈ ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు ఒకపక్క ప్రకృతి కూడా కరుణించకుండా రోజువారి వడగండ్ల వానతో రైతు నెత్తిన పిడుగు పడుతుంటే కనీసం కల్లాలలో ధాన్యాన్ని కప్పుకోవడానికి పట్టాలు ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి రైతుల ధాన్యాన్ని కొనలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొర్రీలు లేకుండా ప్రతి గింజను కూడా కొనుగోలు చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని



డిమాండ్ చేస్తున్నామని అన్నారు లేనిపక్షంలో ప్రతి గింజ కొనే అంత వరకు రైతుల పక్షాన కిసాన్ మోర్చా ఉండి పోరాటం చేస్తామని హెచ్చరి స్తున్నామని అన్నారు ఈ పర్యటన కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ మందడపు సుబ్బారావు రవీందర్ తల్లాడ మండల అధ్య క్షుడు చల్ల నాగులు నాయకులు ఆపతి వెంకటరామారావు తేజావత్ బాలాజీ నాయక్ గాదె కృష్ణారావు పులి వెంకటేశ్వరరావు పెరిక కిరణ్ చల్లానరేష్ తమ్మిశెట్టి కృష్ణ సమ్మెట రాంబాబు రాయల రమేష్ ఉదగిరి రామారావు సంగీతం సాయి చంద్ వేము అశోక్ పలు వురు రైతులు చల్లా లక్ష్మయ్య తమ్మిశెట్టి తిరుపతిరావు చల్ల ధనమ్మ మద్రి శ్రీనుఈలప్రోలుమంగయ్య బానోతు సీతారాములు పాల్గొన్నారు.



## సాంఘీక సమానత్వ సాధనే మహాత్మా ఫూలే కు నిజమైన నివాళి

**సింగరేణి భవన్ లో మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి సభలో సీఎండీ ఎన్. బలరామ్.**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి, ఏప్రిల్ 11, పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మహాత్మా జ్యోతిరావ్ ఫూలే మహిళా విద్య కోసం, బడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సకలజనుల సామాజిక న్యాయం కోసం పోరాడారని, సమాజంలో సాంఘిక సమానత్వం సాధించి చూపటమే మహాత్మ జ్యోతిరావ్ ఫూలేకి నిజమైన నివాళి అవుతుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావ్ ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ 150 సంవత్సరాలకు పూర్వమే జ్యోతిరావ్ ఫూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, మహిళల విద్య కోసం అవిశ్రాంతంగా శ్రమించారని, అణిచివేత చర్యలకు వ్యతిరేకంగా దళితుల తరపున పోరాడారని వివరించారు. తన భార్య సావిత్రి ఫూలేకి స్వయంగా విద్య నేర్పి, మహిళ ఉద్యమానికి నాయకత్వం వహించేలా చేశారని, ఆయన గొప్ప నిస్వార్థ సంఘ సంస్కర్త, మానవతావాది అని ప్రశంసించారు. సనాతన మూఢాచారాలకు వ్యతిరేకంగా ఆయన ఉద్యమాలు నడిపారని, అన్ని జాతుల, కులాల వారికి సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం తన జీవితాన్ని ధారపోసారని, ఆయన మహోన్నత సిద్ధాంతాలు మనకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సభా కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) శ్రీ ఎస్.డి.ఎం.సుభాని అధ్యక్షత వహించి మాట్లాడారు. బీసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధిగా డీ.జీ.ఎం శ్రీ చౌటపల్లి ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయముతో పనిచేస్తుందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు ఫూలే 199వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం నగల పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని రాజేష్ టాకీస్ సమీపాన గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేష్ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, తిప్పారం శ్రీనివాస్, శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర జాతీయ నాయకులు, మైస రాజేష్ కొంకటి లక్ష్మణ్, కాంపల్లి సతీష్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి, సిపిఎం జిల్లా కార్యదర్శి వై, యాకయ్య, లు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడారు, బీసీలు సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్న కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంపూర్ణ మద్దతును సహకారాన్ని అందిస్తుందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసం చేపట్టిన పథకాలు తూచా తప్పకుండా అమలు చేయడం కోసం కృషి చేస్తుందన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, నాయకులు బూడిద మహేందర్ శనిగరపు రామస్వామి, ఎక్కిరాల రమేష్, ఈర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ మండలంలో

### ఘనంగా రైతు సంఘ ఆవిర్భావ దినోత్సవం..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11/తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలంలో పలు గ్రామాల్లో అఖిలభారత రైతు సంఘం 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జండా గోపాలపేట కుర్నవల్లిలో సీనియర్ రైతు నాయకులు పారసాని సత్యనారాయణ ఐలూరి అప్పి రెడ్డి జండా ఎగరవేశారు ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు అయినాల రామలింగేశ్వరరావు కుర్నవల్లి లో రైతు సంఘం జిల్లా నాయకులు

బుూ సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న ఆనాడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు జరుగుతున్న కాలంలో రైతులందరూ ఐక్యంగా పోరాడాలని సంఘాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన రైతు సంఘం జెండాను అన్ని గ్రామాల్లో జరుపుకుంటున్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు విజయాలు సాధించారు భూమిపై హక్కుల పోరాటం పంటలకు గిట్టుబాటు ధర పై పోరాటాలు సాగునీటి పోరాటాలు అటవీ భూమిపై హక్కుల కోసం పోరాటాలు ఉచిత విద్యుత్ పై జరిగిన పోరాటాలు బ్యాంకు రుణాలు రైతు బీమా మార్కెట్లు తదితర విజయాలన్నీ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల ద్వారానే వచ్చాయని కానీ నేటి ప్రభుత్వాలు వాటిని పక్కదారి పట్టించి పోరాటాల ద్వార ద్వారా సాధించుకున్నటువంటి చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో రైతు నష్టపరిచే కార్పొరేట్ అనుకూల నల్ల చట్టాలను అమలు చేసే ప్రయత్నానికి కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో 13 నెలల పోరాట ఫలితంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వ్యవసాయరంగా నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని రైతులందరూ ఐక్యమై పోరాటాల ద్వారానే వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పారసాని వెంకటయ్య కొమ్మినేని రాంబాబు సుంకర కృష్ణయ్య పారసాని రాజేశ్వరరావు మాసరపు రాఘవయ్య దొడ్డపనేని నాగేశ్వరరావు కట్టాదరగయ్య ఐలూరి రామిరెడ్డి సేలం సిద్ధారెడ్డి పోతురాజు కోటయ్య ఎక్కిరాల పాపులు పామర్తి సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్య స్థాపనే కిసాన్ పరివార్ లక్ష్యం

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 11**







రైతు రాజ్య స్థాపన కిసాన్ పరివార్ లక్ష్మమని కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో నిర్వహించిన 2025 రైతు మహోత్సవ మేళకు హాజరైన ఆయన మాట్లాడుతూ మానుకోట రైతుల గురించి ప్రస్తావించి, రైతుల కష్టాలపై మాట్లాడారు. ముఖ్య అతిథులుగా హాజరైన లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి, గౌరవ అతిధులుగా హాజరైన కోదండ రెడ్డి (వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్), డాక్టర్ చిట్టెంపర్నిక రెడ్డి (ఎమ్మెల్యే నారాయణపేట), మోహిని మోహన్ మిశ్రా (భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి) హాజరయ్యారు. మహబూబాబాద్ జిల్లా రైతుల బాధలపై వ్యవసాయ శాఖ కమిషన్ కోదండ రెడ్డి కి పుష్పగుచ్చం అందించి రైతుల కష్టాల గురించి కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్. సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ కమిషన చైర్మన్ కోదండ రెడ్డి రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గుట్టుచప్పుడు కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు!?

### ఇష్టారాజ్యంగా దయాగ్నోస్టిక్ సెంటర్లు.

### చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు.

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 11(అక్షరం న్యూస్ )**



పట్టణంలో గుట్టు చప్పుడు కాకుండా లింగనిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయి. డబ్బులకు కక్కుర్తిపడి పలు స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రుల నిర్వాహకులు కడుపులో పెరుగుతున్నది అడ బిడ్డో, మగ బిడ్డో అని ముందుగానే నిర్ధారిస్తున్నారు.వ ంగబిడ్డపై తల్లిదండ్రుల్లో ఉన్న ఆసక్తి కొందరు అడ్డదారిలో డబ్బు సంపాదన పై ఆసక్తి ఉన్న వైద్యులకు ఆర్థిక వనరుగా మారింది. వివాహేతర సంబంధం వల్ల గర్భం దాల్చిన వారు , కొన్ని కారణాల వల్ల పలువురు గర్భిణులు అబార్షన్ల వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. గర్భిణులకు ఆరోగ్యపరమైన ఏదైనా కారణాల వల్ల తప్పనిసరి పరిస్థితుల్లో అబార్షన్ చేయాల్సి వస్తే ఉన్నత వైద్యాధికారులకు సమాచారం ఇవ్వాలి. అయితే ఇవేమీ పట్టనట్టుగా కొందరు దయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా ఇష్టారాజ్యంగా అబార్షన్లు జరుపుతున్నారు. ఎప్పటికప్పుడు పలు సెంటర్లను తనిఖీ చేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం ఏమి పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.దీంతో కొందరు విచ్చలవిడిగా లింగనిర్ధారణ పరీక్షలు జరుపుతూ అందిన కాడికి దండుకొని జేబులో నిప్పుకుంటున్నారు. స్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షణ కరువు...పట్టణంలో స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. తరచూ తనిఖీలు లేవు.కొన్ని సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు జరిపి అబార్షన్లకు పాల్పడుతున్నా కూడ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. వెంటనే అధికారులు తనిఖీలు నిర్వహించి ఇటువంటివి జరగకుండా చూడాలని పలువురు అనుకుంటున్నారు.


## జి.డి.కే ఓసి 5లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ మహొత్సవం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జిడికే ఓసి 5 లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా అవిష్కరణ మహొత్సవం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్. కృష్ణయ్య ఎం.పి రాజ్యసభ, బీసీ ఉద్యమ నాయకులు, రామగుండం శాసనసభ్యులు గౌరవ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అర్జీ.1 జిఎం డి. లలిత్ కుమార్ మరియు శ్రీ పంజాల శ్రీనివాస్ ఎస్.బిసిఈఎ ఫౌండర్, ఎస్.బిసిఈఎ ప్రసిడెంట్ వసంత్ కుమార్ గార్లు హాజరు అయి వారి చేతుల మీదుగా “మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ” చేయటం జరిగింది.

ముఖ్య అతిథులు గౌరవ శ్రీ ఆర్. కృష్ణయ్య ఎం.పి రాజ్య సభ మాట్లాడతూ జ్యోతీరావు గోవిందరావ్ పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులమంతా ఎల్లవేలలా సిద్దంగా ఉంటామని ముక్త కంఠముతో ప్రతినబూనడం జరిగింది. గతంలో బీసీ లపై ఎన్నో అవమానాలు, అనిచివేతలు చిన్న చూపు ఉండేది, బీసీ అభ్యున్నతికి వారి చేసిన సేవలను కొనియాడారు, సింగరేణి సంస్థలో కుడా తమ మాయొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సింగరేణిలో బిసి ఉద్యోగులకు సంబందించి రావలసిన అన్ని బెన్ఫిట్స్ లను తప్పకుండా



సాదిస్తామని, బీసీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు. బీసీ ఉద్యోగులు వారి యొక్క పిల్లలను ఉన్నత చదువులు చదివించి కేలేక్టర్లు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఉన్నత ఆఫీసర్లు అయి ఉన్నత స్థానాలకు వేల్లాలని కోరారు, ఉన్నత చదువుల ద్వారా ఉన్నత స్థానాలకు వెళ్ళటం బీసీ లలో ఒక గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. బిసి ల పోరాటం ఆకలి పోరాటం కాదని అత్మ గౌరవ పోరాటం అని అన్నారు.సింగరేణికి మంచి చైర్మెన్ వచ్చారని వారు తప్పకుండా సింగరేణి బిసి ఉద్యోగుల అభ్యున్నతికి తప్పకుండా సహకరిస్తారని అన్నారు. బిసి లు అందరు ఐక్యంగా ఉంటు వారికి రావలసిన ప్రయోజనాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ శ్రీనివాస్ బిసి లైజన్ అధికారి, పిఒ చంద్ర శేఖర్, ఎస్.ఓ.ఎం అనిల్ గబాలే, దిటి చంద్ర మౌళి, మల్లేశం, జనరల్ సెక్రటరి పూట్ల దేవా చారి, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, యునియన్ నాయకులు సదానందం, రాజి రెడ్డి, యాదగిరి సత్తయ్య, కయ్యుం, వడ్డేపల్లి శంకర్, మోహన్, పెంచాల తిరుపతి, గుర్రం ప్రభుదాస్, నాయకులు మహంకాళి స్వామి, పెద్దేల్లి ప్రకాష్, ఎసిపి మడత రమేష్, మెండె రమేష్, బిసి పిట్ సెక్రటరి చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చైతన్య సదస్సు

**– చట్టసభలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి.**

**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 11(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతిని మహనీయుల పూలే కమిటీ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం చట్టసభలలో విద్య ఉద్యోగ రంగాలలో కేంద్ర ప్రభుత్వం 50% రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు విద్యా,,ఉద్యోగ, రాజకీయ రంగాలలో అమలు చేయాలని పార్టీలకు అతీతంగా బీసీ నాయకులు, బిసి సామాజిక వర్గం పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు.ర్యాలీ అనంతరం స్థానిక రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో బీసీ చైతన్య సదస్సు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, అన్ని లెక్కలతో కాంగ్రెస్ ప్రభుత్వం నివేదిక తయారు చేసిందని, దీనికి తోడుగా బీసీ సంఘాల నివేదిక కూడా తీసుకుని చట్టసభలలో న్యాయస్థానాలలో వీగిపోకుండా బీసీలకు న్యాయం జరగాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని అన్నారు. కమిటీ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు సబ్ ప్లాన్ చట్టం, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు కోటా ప్రకారం చట్టం చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా బీసీ భవన్, బీసీ ఫంక్షన్ హాల్, బీసీ స్టడీ సర్కిల్,హుస్నాబాద్ లో లేకపోవడం బీసీలు ఒక పెళ్లి చేస్తే లక్ష రూపాయల కిరాయి కట్టవలసి వస్తుందని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 10 కోట్లతో ఆరేపల్లి దాటిన తర్వాత పల్లె ప్రకృతి వనం వద్ద ఉన్న అసైన్డ్ భూమి రెండు ఎకరాల భూమిలో నిర్మాణం చేయాలని కోరారు.మహనీయుల కమిటీ చైర్మన్ లింగాల సాయన్న బీసీలది న్యాయమైన డిమాండ్ అని, వారి ఓపికను బలహీనంగా తీసుకోవద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరిగింది. వెంటనే కేంద్రంలో ఉన్న బిజెపి 50 శాతం రిజర్వేషన్ చట్టసభలలో విద్యా ఉద్యోగ రంగాలలో కల్పించాలని కోరారు.గౌరవ అధ్యక్షులు వడ్డేపల్లి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో దేశంలో 80 కోట్ల మంది ఉంటే బీసీ శాఖ మంత్రి లేకపోవడం బాధాకరమని అన్నారు.అదేవిధంగా మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లకు ప్రత్యేకంగా ఒక కమిటీ, విద్యా ఉద్యోగ రంగాలకు సంబంధించి ఒక కమిటీని వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, పున్న సది, బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెల్దండి సంతోష్, వరియోగుల అనంత స్వామి పచ్చిమట్ల శ్రీకాంత్, పూదరి శ్రీనివాస్ గౌడ్, కన్నోజు రామకృష్ణ, ఎగ్గోజు సుదర్శన చారి, నాంపల్లి సమ్మయ్య, పచ్చిమట్ల రాధా, కోడూరు శ్రీదేవి, నాయిని రజిత, ఎలగందుల శంకర్, బత్తుల చంద్రమౌళి,గాదెపాక రవీందర్, వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.







# వైభవంగా కొనసాగిన అంకమ్మ తల్లి ఊరేగింపు...

## స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ యువతను ఉత్సాహపరిచిన చైర్మన్...

## పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్న యువతీ యువకులు...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /ఏప్రిల్ 11/తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలానికి ఐదు కిలోమీటర్ల సమీపాన ఉన్న అన్నారుగూడెం గ్రామంలో వెలసిన గ్రామ ఇలవేల్పులు అంకమ్మ మహాలక్ష్మమ్మ మద్దిరావమ్మ ల జాతర ఈనెల 10 నుండి 14 వ తారీకుఖు వరకు జరుగుతున్న నేపథ్యంలో మొదటి రోజు కార్యక్రమంగా అమ్మవారి ఊరేగింపు జరుగుతుంది, ఈ ఊరేగింపు గురువారం సాయంత్రం 8 గంటల నుండి ప్రారంభమై శుక్రవారం సాయంత్రం 7 గంటలకు దేవాలయానికి చేరుకుంటాయి ఈ కార్యక్రమంలో అంకమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ మరియు తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు స్వయంగా తానే అమ్మవార్ల ఊరేగింపు ట్రాక్టర్ నడుపుతూ యువతను ఉత్సాహపరిచారు. అదేవిధంగా రెండవ రోజు శుక్రవారం కార్యక్రమంగా అమ్మవార్లను ఊయలలూపు కార్యక్రమం, అదేవిధంగా రాత్రి 9 గంటలకు జలబిందులతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని దేవాలయ కమిటీ తెలియజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మల పల్లి వెంకటేశ్వరరావు, దొడ్డ చిన్న శ్రీనివాసరావు, ఎరసాని నరసింహారావు, దిరిశాల వెంకటయ్య, గోన వేలాద్రి, జాతర కమిటీ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే 199వ జయంతిని

## ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ /11 తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జ్యోతిరావు పూలే 199 జయంతిని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ పోరు కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూకుల వివక్షతపై వెనకబడిన వర్గాల దళిత పేద వర్గాల హక్కుల కోసం విద్యావ్యాప్తికై సంఘసంస్కర్తగా పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని వారి జయంతిని ఘనంగా నిర్వహిస్తూ పేదవర్గాలను ఐక్యం చేసి ఆ మహానుభావుడు కలలు కన్న పేద వర్గాల రాజ్యస్థాపనకు నేటి యువత ముందుకు రావాలనీ ఎస్ సి, ఎస్ టి, బిసి మైనారిటీ వర్గాలకు పిలుపునిచ్చారు. భారతదేశ చరిత్రలో ఏప్రిల్ మాసానికి ప్రత్యేక గుర్తింపు గౌరవం వచ్చిందని ఈ మాసాన్ని మహనీయుల జన్మదినల మాసంగా జరుపుకోవాలని , ఏప్రిల్ 5 బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11 జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి లను పురస్కరించుకొని ఆ మహనీయుల కలలు కన్నా పేద వర్గాల రాజ్య స్థాపనకు యావత్ ప్రజానీకం రాజ్యాంగ స్ఫూర్తితో రాజ్యాధికారం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల నాగరాజు మాదిగ గౌరవాధ్యక్షులు అద్దంకి వెంకటేశ్వరరావు మాదిగ , రవి, శ్రీకాంత్, లక్ష్మణ్, వెంకటేశ్వరరావు, కృష్ణారావు, జయ రావు, కృష్ణవేని తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారత చరిత్రలో మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు- పూలే

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్



**జ్యోతి నగర్ ఎ న్టిపిసి, ఏప్రిల్ 11 : పెద్దపల్లి జిల్లా అక్ష రం న్యూస్**

ఆధునిక భారత చరిత్రలోనే మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్ అన్నారు . శుక్రవారం రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల – నగేష్ మొదట జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని తెలిపారు. సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం,సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే పోరాడారని తెలిపారు. ముఖ్యంగా విద్య లేకపోవడంతో జ్ఞానం లేకుండా పోయిందని జ్ఞానం లేకపోవడంతో నైతికత లోపించిందని నైతికత లేకపోవడంతో ఐక్యమత్యం లేకుండా పోయిందని ఐక్యమత్యం లేకపోవడంతో శక్తి లేకుండా పోయిందని శక్తి లేకపోవడంతోనే శూద్రులు అనబడే ఇప్పటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అధోగతి పాలయ్యారని, జ్ఞాన సముపార్జనకు విద్య ఒక్కటే మార్గమని, ఎన్నో విద్యాలయాలు నెలకొల్పి శూద్రులకు, స్త్రీలకు విద్యని అభ్యసింప చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ సభ్యులు చీమల ఆనంద్ జిమ్మిడి అశోక్ జిమ్మిడి శాంతి కుమార్ దుర్గం వెంకట నరసయ్య చందనగిరి శివప్రసాద్, నాస సునీత, మూడవ డివిజన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి

## మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్




**హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 11(అక్షరం న్యూస్ )**

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో రజతోత్సవ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిం దన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్ ను బీఆర్ఎస్గా ఆవిర్భవించిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్దన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27న జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరాలో విద్యుత్తు సరఫరా నిలిపివేత..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 11 వైరా (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్, మరమ్మతుల దృష్ట్యా వైరా, వైరా సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిసర గ్రామ ప్రాంతంలో ఉదయం 09.00నుండి 11.00వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. కావున గృహ, వాణిజ్య రైతులు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

# అన్ని కులాలకు సభ్యతాలు ఇవ్వాలి..

## మత్స్యకారులకు న్యాయం చేయాలని పొంగులేటికి వినతి...



**మంత్రిని కలిసిన పరికపల్లి**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఏప్రిల్ 11/వైరా (అక్షరంన్యూస్)**

ఖమ్మం నగరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖలో కొత్త జీవోను రద్దు చేసి పాత జీవో ప్రకారం నూతన సభ్యత్వాలను మంజూరు చేయాలని ముదిరాజ్, గంగపుత్ర లు లేని చోట ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాలకు నూతన సభ్యత్వాలకు అవకాశం కలిగించేలా జీవోను అమలు చేయాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అన్ని కులాలకు న్యాయం చేయాలని మంత్రిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం మత్స్య శాఖ అధ్యక్షుడు పిట్టల వెంకటేశ్వర్లు, బోడ శ్రావణ్, ఉమ్మినేని కృష్ణ, గడల నరేంద్ర నాయుడు, కనగంటి వెంకటేశ్వర్లు, కిరణ్, బండి కుమార్, ఉటుకూరి రంజిత్, కనగంటి రావు, పాపగంటి చిన్న బాబు, తదితరులున్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన .. తల్లాడ మండల బీజేపీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ తల్లాడ 11 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని కలకోడిమ గ్రామం లోని ఉపాధి హామీ పనులను పరిశీలించి పనిచేస్తున్న కార్మికులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీడిఓ తో మాట్లాడి వెంటనే బొబ్బిరేణి కట్ట పైన జరుగుతున్న పనులు వెంటనే ఆపవలసిందిగా మరియు ఉపాధి హామీ కార్మికులకు వేరే దెగ్గర పని కల్పించాలి అని కోరారు కలకోడిమ లోని బొబ్బిరాణి కట్ట సర్వే చేసిన తరువాత అక్కడ పనులు చేయవలసిందిగా ముఖ్యంగా ఏవిదమైన అవకాశం ఉన్న పంట కాలువలు పనులు చేపించవలసిందిగా ఎంపిడిఓ ని, ఫీల్డ్ అసిస్టెంట్ ను గ్రామ సెక్రటరీ కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సైదులు, ఉపాధి హామీ కార్మికులు గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానకుపంట నష్టపోయిన

# రైతులను ఆదుకుంటాం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 11:**



మండలంలో గురువారం రాత్రి కురిసిన వడగండ్ల వాన బీభత్సానికి వరి పంట నేల రాలి రైతులకు తీవ్ర నష్టం జరగడంతో, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ద్వారా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకొని ఆదుకుంటామని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు.మండలంలో వడగండ్ల వాన బీభత్సానికి వరి పంట నెల రాలి పలు గ్రామాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్న సమాచారం అందుకున్న జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కలిసి మండలంలోని కోమల్ల, ఖిలాషాపూర్, ఇబ్రహీంపూర్, పత్తి షాపూర్, మంగళ్ బండ తండా గ్రామాలలో పంట నష్టపోయిన రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడారు.వడ గండ్ల వానకు పంట నష్టపోయిన రైతుల వివరాలు అధికారుల ద్వారా నివేదిక రూపంలో సేకరించి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం ద్వారా పంట నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేష్, నీలం యువ రాజ్,మార్కెట్ డైరెక్టర్ బంధ కుమార్, తాటికొండ వెంకటేష్ యాదవ్, లోనే శ్రవణ్, కొంకీస్ ప్రకాష్ రెడ్డి, బాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ కల్పన, రైతులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలు కొనసాగించడమే నిజమైన నివాళి



మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ ఏప్రిల్ 11.
మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలు కొనసాగించడమే నిజమైన నివ్వాలని వక్తలు కొనియాడారు. జ్యోతిబాపూలే 199వ, జయంతి”లి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్ రోడ్ పూలే జంక్షన్ లో మహానీయుడు క్రాంతి జ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ముఖ్య అతిథులు సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు, మహబూబాబాద్ అర్బన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మహబూబాబాద్ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, న్యాయవాధి దర్శనం రామకృష్ణ, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, బానోత్ రవికుమార్, మందుల రఘు, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ బాధ్యులు గోవర్ధన్,ఉప్పలయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ, మాజీ వార్డ్ కౌన్సిలర్ మార్నేని రఘు,కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చీపురు యాకయ్య, దుడ్డేల రామ్మూర్తి, టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షులు మండ విక్రం గౌడ్ , సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి రాజన్న,ఎల్ఐసి ఏజెంట్ తీగల రాజేందర్, మెడికల్ రవి, పరంధామయ్య, ఎల్లయ్య, అజయ్‌లి తథితరులతో కలిసి మహాత్మా జ్యోతిబా పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అసమానతలు తొలిగి అంటరానితనం, నిరక్షరాస్యత నుంచి అందరికీ విముక్తి కలిగించి అక్షరాస్యత కోసం తపించిన మహానీయుడు మహాత్మా జ్యోతిబాపూలే ‘ప్రాచీన యుగంలో బుద్ధుడు, ఆదునిక యుగంలో మహాత్మా జ్యోతిరావు పూలే నాకు గురువులు’ అని భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారని దళిత, గిరిజన, బలిహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా ‘రాజ్యాధికార సాధనకి’ కృషి చెయ్యాలని పూలే సూచించారని ఆ సూచనను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనస్ఫూర్తి గా అంగీకరించారు కనుకనే నవీన యుగంలో పూలే నాకు గురువని ఆయన అన్నారని భారతజాతికి స్ఫూర్తి నిచ్చిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర లోని పూణే నగరంలో జన్మించారని తల్లితండ్రులు గోవిందరావు పూలే, చిమనాభాయి. బాల్యంలోనే తల్లిని కోల్పోయారు జ్యోతిరావు పూలే. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి ఆధిపత్య కులాల అహంకరానికి గురయ్యారని పీష్వాల పాలనాకాలమదని క్రింది కులాల పిల్లలు కేవలం పశువులు, గొర్రెలు మేపటానికే పరిమితమయ్యేవారని మట్టిపనులు చేసేవారని పూలే పూర్వీకులు పీష్వాలకు పూలు, పూలదండలు తీసుకువెళ్ళేవారని పూలదండలు అల్లేవారు కాబట్టే వారి కులానికి ‘మాలి’ అనే పేరు వచ్చిందని జ్యోతిరావు పూలే చిన్ననాటి నుండి చదువుపట్ల అమితమైన ఇష్టం చూపేవారని ఏడేళ్ల వయసులో మరాతా పాఠశాలలో చేరారని ఇది సహించలేని కొన్ని కులాలవారు పూలే కుటుంబంపై దాడి చేశారని శూద్రులు చదువుకుంటే కరువుకాటకాలు వస్తాయని, ధర్మం నశించిపోతుందని వాపోయారని వారి ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని భయపడిన పూలే తండ్రి చదువుని మధ్యలో మాన్పించారని అవి బాల్యవివాహపు రోజులు పదమూడు సంవత్సరాల వయస్సులో పూలే సావిత్రిబాయిని వివాహం చేసుకున్నారని వివాహానంతరం పూలే తన చదువును కొనసాగించారని ఆ రోజుల్లో ఒక ఆధిపత్య కుల వివాహానికి పూలే వెళ్లారని ఈ విషయం ఆరోజుల్లో పెద్ద కలకలం రేపింది. ఒక శూద్రడిని వివాహానికి పిలవడం పట్ల సంప్రదాయ ఆధిపత్య కులపెద్దలు పెద్ద యాగి చేశారని పూలే రాకతో తమ కులం అపవిత్ర అయ్యాపోయిందని గగ్గోలు పెట్టారని ఈ విషయం జ్యోతిరావు పూలే అవమానంగా భావించారు.

మహారాష్ట్ర ఋషులు తుకారాం, జ్ఞానేశ్వర్, క్రైస్తవ సంస్కర్త మార్టిన్ లూథర్ల రచనలు చదివి పూలే స్ఫూర్తి పొందారు. సమాజంలో అసమానతలకు కులవ్యవస్థే మూలమనే సత్యాన్ని జ్యోతిరావు పూలే గ్రహించారని ఈ అసమానతలకు వ్యతిరేకంగా దళిత, గిరిజన, బలహీనవర్గాల వారిని చైతన్యం చేయుటకు పూలే సంకల్పించారని శూద్ర, అతిశూద్ర కులాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారని పూణే నగరం లో పాఠశాలను నిర్మించారు. తానే స్వయంగా విద్యావతిగా చేసిన భార్య సావిత్రిభాయిని ఆ పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా నియమించారని సావిత్రిభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయరాలు.

మహిళలకు చదువు నేర్పి చైతన్యం చేస్తున్నందుకు జ్యోతిరావు పూలే కుటుంబం పట్ల కొన్ని కులాలవారు పలు ఆంక్షలు విధించారు. అయిన పూలే వెనకడుగు వేయలేదు, ఎవ్వరికీ బెదరలేదు. మహిళను విద్యావంతులుగా చేసే కృషిని ధైర్యంగా కొనసాగించారు. ఆ కృషిలో ఘనమైన పురోగతిని సాదించారు. శూద్ర, అతిశూద్ర కులాల మహిళలలో విద్యావికాసాన్ని సాదించినందుకు బ్రిటిష్ వలస పాలకులు పూలేని ఘనంగా సన్మానించారు.పూలే, సావిత్రిభాయి దంపతులకు సంతానం కలగలేదు. ఒక వితంతువుకు పుట్టిన బిడ్డను దత్తత తీసుకున్నారు. ఆ బిడ్డకు యశ్వంత్ అనే నామకరణం చేసి పెంచుకున్నారు. రైతు కూలీలు, వ్యవసాయదారుల కష్టాలను వివరిస్తూ గులాంగిరి అనే పుస్తకాన్ని పూలే రచించారు. ఇది ఆయన రచనలో కెల్లా తలమానికమైనది. అలాగే కొన్ని వర్గాలవారు చేస్తున్న దోపిడిని వివరిస్తూ తృతీయ రత్న అనే నాటకాన్ని కూడా పూలే వ్రాశారు. ఈ నాటకం పెద్ద సంచలనం సృష్టించింది. రైతు కోరడా అనేది పూలే మరో గ్రంథం. శూద్రులకు విద్యలేనందున జ్ఞానం లేకుండా పోయిందని, జ్ఞానం లేనందున నైతికత లుప్తమయ్యిందని, నైతికత లేనందున ఐక్యమత్యములోపించిందని, ఐక్యమత్యము లేనందున శక్తి కుంటుపడుతుందని, శక్తి లేకపోతే శూద్రులు అణిచివేతకు గురవుతున్నారనిలి పూలే మహాశయుడు వివరించారు.సత్యశోధక సమాజాన్ని అనే సంస్థను స్తాపించి సత్య ధర్మాన్ని పూలే ప్రచారం చేశారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం జీవితాంతం కృషి చేశారు. గుజరాత్ రాష్ట్రాన్ని వరదలు అతలాకుతలం చేసినప్పుడు పూలే ఆయన అనుచరులు వరద ప్రాంతానికి వెళ్ళి సహాయమందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అధర్శ, స్ఫూర్తిదాయక గ్రంథం. సామాజిక సమరానికి ఒక ప్రతీక. సమసమాజ స్థాపనకు మార్గం. వర్తమాన భారతదేశంలో అసంఖ్యాకులు పూలే జీవితం, కృషి నుంచి స్ఫూర్తి పొందుతున్నారు. భావితరాలకు మానవతా విలువలు తెలియజేసేవిధంగా అన్ని స్థాయిలలో పూలే జీవితాన్ని పాఠ్యంశ్యము గా ఉంచాలని పులేవాదులు కోరుతున్నారు. పూలే జన్మదిన్నాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ‘సామాజిక సాధికారత దినోస్తవంగా’ ప్రకటించి సెలవు దినంగా ప్రకటించి అధికారికంగా జయంతి వేడుకలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మరణించిన ఏడాదికి భారత రాజ్యంగ నిర్మాత డా. భీమ్ రావు రాంజీ అంబేద్కర్ జన్మించారు. ఇది కాకతాళీయామే అయినా పూలే ఆశయ సాదనకు మరో మహాత్ముడు జన్మించినట్లయ్యింది. సమసమాజ స్థాపనకు, అనాగారిన వర్గలకోసం పాటుపడిన పూలే జన్మదినాన్ని భారతీయులు అందరు గుర్తుంచు కోవాలిసిన అవసరం ఎంతైనా ఉన్నది. బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం, దళిత, గిరిజన జాతి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన పూలే 1890 నవంబరు 28న కాలం చెందారు. దేశ, జాతి, ప్రజా స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన జ్యోతిరావు పూలేని మహారాష్ట్ర వాసులు రాష్ట్రపిత’గా పిలుస్తుంటే, భారతదేశ ప్రజలు మహాత్ముడని తమ మనసుల్లో నిలుపుకున్నారని అన్నారు.

## తెలంగాణ భవన్ లో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)
ఎమ్మెల్సీ %ం% బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు తెలంగాణ భవన్, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబా పూలే భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం, మహిళా విద్యకు ప్రాధాన్యతనిచ్చిన విధానం, మరియు కులవ్యవస్థను ఎదుర్కొన్న ధైర్యం, ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడానికి చేసిన కృషి గురించి ప్రత్యేకంగా చెప్పారు, ఈ సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా పూలే ఆశయాలను కొనసాగించేందుకు తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు హెచ్ ప్రసాద్, ఆరెంపుల వీరభద్రం, ముత్యాల వెంకటప్పారావు, బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణ రావు, భారతి, పుల్లంపల్లి నిరోషా, మరికంటి వెంకన్న, కోడి రెక్క ఫ్రాన్సిస్, అబ్బాస్, వెంకట్, ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు, గుండ్లపల్లి శేషగిరిరావు, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, దరిపెల్లి వీరబాబు, నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా మరియు తదితర నాయకులు పాల్గొన్నారు..

## రాజీవ్ యువ వికాసం పథకం

### నిరుద్యోగులకు వరం

#### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు



నల్గొండ/ అడవిదేవులపల్లి/ ఏప్రిల్ 11 /అక్షరం టౌన్ న్యూస్ :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగ యువతీ యువకులకు వరం లాంటిదని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ%శ% నిరుద్యోగుల కోసం పనిచేయలేదు, తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు, అలాగే రైతు రుణమాఫీ, రైతుభరోసా, రేషన్ కార్డు గల అర్హులందరికీ సన్నబియ్యం, ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి కూడా ప్రభుత్వం చేసి చూపిస్తుందని అన్నారు. ఏప్రిల్ 5న మునిగిపోయిన ఈ పథకాన్ని ప్రభుత్వం అన్ని వర్గాల యువతీ, యువకులకు మరో అవకాశం ఇచ్చిందని,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగుల కోసం ఈ పథకం దరఖాస్తులు చేసుకుని సంక్షేమ ఫలాలను పొందాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందన్నారు.

## మహాత్మా పూలే దంపతులకు భారత రత్న ఇవ్వాలి

### ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 11 :
భారత సామాజిక విప్లవజ్యోతి, సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారత రత్న ఇచ్చి గౌరవించాలని ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సుంచు సురేందర్ మాదిగఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి పాటుపడిన పూలేను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రం, బీజేపీ నాయకులు సాయిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు రంగు అంజయ్య, బానోతు మాల్యానాయక్, జేరిపోతుల మహేందర్, మడికంటి మధు, తాళ్లపల్లి కుమార్, జేరిపోతుల సుధాకర్, మచ్చ అబ్బయ్య, మారపాక రాజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసాధారణ పోరాట చరిత్ర.. అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) ది సమస్యలు పరిష్కారం

### కోసం రైతులు పోరాటం చేయాలి ..

#### ఏఐకెఎస్ జాతీయ కమిటీ సభ్యులు బొంతు రాంబాబు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్/ వైరా 11 (అక్షరంన్యూస్)
వైరా:- అసాధారణ పోరాట చరిత్ర అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) ది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శు క్రవారం వైరా లో అఖిల భారత కిసాన్ సభ 89 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఏఐకెఎస్ జెండా సీనియర్ రైతు నాయకులు కొత్తా సీతారామయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ జాతీయోద్యమం లో అంతర్భాగంగా దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైతాంగ ఉద్యమాలను సంఘటితం చేసేందుకు 1936 ఏప్రిల్ 11 ఉత్తరప్రదేశ్ లక్నో లో అఖిల భారత కిసాన్ సభ ( ఏఐకెఎస్ )ఆవిర్భావించింది అన్నారు. భూస్వామ్య వ్యవస్థ రద్దు, వెట్టి చాకిరి నిర్మూలన, వడ్డీ వ్యాపారుల పీడన కి వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతు పోరుబాట కు అఖిల భారత కిసాన్ సభ ఏఐకెఎస్ పునాది వేసింది అన్నారు. సాగు దారుల హక్కుల రక్షణ కై సమరశీల ఉద్యమాలు కొనసాగుతున్నాయి అని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు, మద్దతు ధరలకు చట్టబద్ధత, జాతీయ రుణ విమోచన కోసం వ్యవసాయ రంగం కార్పొరేటీకరణ కి వ్యతిరేకంగా ఐక్య రైతు ఉద్యమం కు అఖిల భారత కిసాన్ సభ చొరవ చేస్తుంది అన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న స్వీయ రక్షణ ప్రతీకార సుంకాలు వాణిజ్య యుద్ధం లో భారత రైతాంగం నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు. జిల్లా కమిటీ సభ్యులు, మాజీ ఎంపిపి బొంతు సమత, తోట కృష్ణవేణి,హరి వెంకటేశ్వరరావు, సంక్రాంతి పురుషోత్తం,మాడపాటి మల్లికార్జున్, గుమ్మా నరసింహారావు, ఎస్ కె ఖాజా, ఓర్స సీతారాములు,మాడపాటి రాజేష్, మదుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అసమాన వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన గొప్ప సామాజిక ఉద్యమకారుడు

### మహాత్మా జ్యోతిరావు పూలే..సున్నా నాగేశ్వరరావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)
అట్టడుగు వర్గాల కోసం అసమాన వ్యవస్థపై మొట్టమొదటిసారిగా తిరుగుబాటు చేసిన గొప్ప విప్లవ కారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు అన్నారు స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన పూలే జయంతి కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన జయంతి సభలో సున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని కుల జాడ్యం మన దేశంలో ఉందని కులం పేరుతో ఆధిపత్యం చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ కొనసాగిందని దానికి వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు.అణచివేతలకు మరియు అవమానాలకు గురవుతున్న అట్టడుగు వర్గాల ప్రజల తరఫున దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా వారి జీవితాలలో వెలుగులు నింపిన మహాయోధుడు అణగారిన ప్రజల పక్షాన పోరాటం చేసిన గొప్ప యోధుడు జ్యోతిరావు పూలే అని అన్నారు ఆయన చేసిన త్యాగాలను పోరాటాలను గుర్తు చేసుకుని స్ఫూర్తితో మనం ముందుకు పోవటమే ఆయనకి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. కానీ ఈనాడు మోడీ ప్రభుత్వం పూలే ఆశయాలకు తూట్లు పొడుస్తుంది అని ఆరోపించారు. విద్యారంగంలో పూర్తిగా ప్రయివేటీకరణ కు బార్లా తలుపులు తెరిచి చదువును “కొనే” పరిస్థితిని ఈ ప్రభుత్వం తెచ్చింది అని విమర్శిస్తున్నారు. బలహీన వర్గాల కోసం ప్రభుత్వ విద్యపై నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాపై దృష్టి పెడితే దేశం అన్ని రంగాల్లో ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు నాయకులు మెరుగు సత్యనారాయణ దొంగల తిరుపతిరావు ఎంవి జబ్బార్, ఎస్ మనోహర్ పి రమ్య, భూక్య శ్రీను, బోడపట్ల సుదర్శన్ వై శ్రీనివాసరావు, సదానందం, నెల్లూరి వీరబాబు నాగుల్ మీరా, నర్రా రమేష్, జే వెంకన్న బాబు తుడుం ప్రవీణ్ సుధాకర్, అమరావతి, పగడాల నాగేశ్వరరావు, గుమ్మడి విక్రం రెడ్డి బి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో కుసుమ ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన ..

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 /వైరా (అక్షరంన్యూస్)
టెలిఫోన్ ఎక్స్చేంజ్ పక్కన మెయిన్ రోడ్డు నందు కుసుమ ఇంటర్ ప్రైజెస్ ను వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని వారి వ్యాపారం మూడు పూలు ఆరుకాయలుగా వర్ధిల్లాలని కొనియాడారు. అదేవిధంగా కుసుమ ఇంటర్ ప్రైజెస్ ప్రొప్రైటర్ తేజావత్ ఆదినారాయణ ను అభినందించారు. ఆయన వెంట ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి తేజావత్ నాగేశ్వరరావు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి బికియా తేజావత్ రాజా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలి..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11/ వైరా (అక్షరంన్యూస్)

వైరా టౌన్... ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి గ్రామంలో జరగనున్న బి ఆర్ ఎస్ రజోత్సవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి మాజీ దిశా కమిటీ సభ్యులు కట్ట కృష్ణార్జున రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు అధ్యక్షతన శుక్రవారం స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో వార్డుకు సుమారు పదిమంది చొప్పున మహాసభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడీలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో టిఆర్ఎస్ అధికారంలోకి రావడం తధ్యమని ప్రజలు టిఆర్ఎస్ వైపు చూస్తున్నారని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తడికమల్ల నాగేశ్వరావు నాయకులు మాదినేని ప్రసాద్ దంత బోయిన

గోపి దొంత బోయిన వెంకటేశ్వర్లు ఏదునూరి శ్రీను ఆదూరి ప్రేమ్ బానోత్ సక్కుబాయి మడుపల్లి కృష్ణ కారుకొండ బోస్ నల్లగొండ నాని మాచర్ల శంకర్ దంత బోయిన చింతయ్య బానోతు వీరన్న తన్నీరు కిషోర్ ఓర్స్ రవి బత్తుల రాజు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో జరిగే టీఏసీ సమావేశానికి రావాల్సిందిగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఈనెల 17న నల్లగొండ లో జరిగే భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) రీజియన్ స్థాయి సమావేశానికి రావాల్సిందిగా కోరుతూ ఖమ్మం ఎంపీ, టీఏసీ చైర్మన్ రామసహాయం రఘురాం రెడ్డికి శు క్రవారం బీఎస్ఎన్ఎల్ డీజీఎం పీ. వెంకటేశం, ఏజీఎం ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఎంపీని కలిసి సమావేశ అజెండా వివరాలను తెలియజేశారు.

## నేడు జిల్లాలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో శనివారం పర్యటిస్తారు. తొలుత ఉదయం 10:30 గంటలకు నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో ఆర్గానిక్ మేళాను ప్రారంభిస్తారు. ఆ తర్వాత పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం4 గంటలకు నగరంలోని ప్రకాష్ నగర్ లో గోదాంను ప్రారంభిస్తారు. 4:30 గంటలకు శ్రీనివాస్ నగర్ లో.. సీపీఎం రాష్ట్ర నేత యర్రా శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు. సాయంత్రం 5 గంటలకు 58వ డివిజన్ దొరన్న కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 5:30 గంటలకు రఘునాథపాలెం మండలం జింకల తండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 6 గంటలకు రఘునాథపాలెం మండలం వీ. వెంకటాయపాలెంలో సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవానికి హాజరవుతారు. ఈ మేరకు.. ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను తగ్గించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 11: పెంచిన పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నిడిగొండ, శ్రీమన్నారాయణపురంలో సీపీఎం ఆధ్వర్యంలో ధరలు పెంచడంపై శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ పెట్రో, గ్యాస్ ధరల పెంపుతో నిత్యావసర ధరలు పెరిగి పేదలపై భారం పడుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ, పేదలను మాత్రం దోచుకుంటుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్, పెట్రో ధరలు తగ్గించని ఎడల ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వంగాల ఎల్లేష్,కక్కెర్ల రామనర్సయ్య, తూడి ఐలయ్య, భద్రయ్య, రేణుబాబు, రాజు, దాసు, యాదగిరి, అనిల్, రాజమణి, యాదలక్ష్మి, మల్లేష్, రజిత, వెంకటరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు బొంగు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేంద్ర వి.పాటిల్

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా/ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం - భద్రాచలంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించు కార్యక్రమమును జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ వారి కార్యాలయంలో ప్రారంభించారు.ఈ ఆయన మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి రక్త హీనత పుట్టుకతో సంక్రమిస్తుందని, వారి చికిత్స కొరకు క్రమం తప్పకుండా వ్యాధి తీవ్రతను బట్టి నెలకు, రెండు రెలలకు, మూడు నెలలకు ఒక్కసారి చొప్పున వారికి రక్తం ఎక్కించి వారిని కాపాడాల్సి ఉంటుందని, ప్రజలందరూ, వైద్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పేద ప్రజలు, గిరిజనుల సంక్షేమం కొరకు 1800 వ్యాధి నిర్ధారణ కిట్స్ రూ.5లక్షల వ్యయంతో ఐటిసి పిఎస్పిడి సారపాక వారు అందించినారని, జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. అదే విధంగా జిల్లాలో తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తుల సంక్షేమం కొరకు రక్తదాన శిబిరములు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు




సహకరించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఎలక్ట్రోపర్సీస్ పద్ధతిలో నిర్వహిస్తామని, ప్రైవేట్ లేబరేటరీలలో రూ.2000లు పరీక్షలకు ఖర్చు అవుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ సమకూర్చిన ఐటిసి పిఎస్పిడి మిల్ యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, పి.శ్యామ్ కిరణ్ జనరల్ మేనేజర్, డి. చెంగల్రావు వారుకి ఐఆర్సిఎస్ భద్రాచలం ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి.కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, జి.సంజీవరావు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పాలడుగు సమస్యలపై ఆందోళన..

- ప్రజల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి..
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 వైరా(అక్షరంన్యూస్)

వైరా మండలం పరిధిలోని పాలడుగు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన, ధర్నా చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలోని స్థానిక సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ఇంటింటికి సర్వే చేసి పలు రకాల సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో సంవత్సర కాలం నుండి మిషన్ భగీరథ మంచినీరు రాక త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా చాలాకాలం నుండి వీధి లైట్లు వెలగక రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పని అందరికీ కల్పించడం లేదని, ఉపాధి పని బిల్లులు చాలా కాలం నుండి రావడం లేదని, పంచాయతీ కార్మికులకు వేతనాలు అందడం లేదని, అదేవిధంగా అంతర్గత రోడ్లు గుంతలు పడి వర్షాకాలంలో నడవడానికి ఇబ్బందిగా తయారయ్యాయని, అట్టి రోడ్లను సి.సి. రోడ్లు వేయాలని, పాలడుగు గ్రామం నుండి రాపల్లి గ్రామంకు వెళ్లే రోడ్డు నిర్మాణం చేయాలని, రేషన్ కార్డులు సమస్య, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు తదితర సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన, ధర్నా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. సమస్యలు అన్నింటినీ వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా ప్రదేశం నుండి భగీరథ మంచి నీటి సమస్యపై సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో, వీధి లైట్ల సమస్యలపై ఎంపీడీవో, ఎంపీవోలతో మాట్లాడి సమస్యలు పరిష్కారం కొరకు హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పడంతో అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఎప్రిల్ 21వ తేదీన తాహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, పాలడుగు గ్రామ కార్యదర్శి షేక్ మజీద్ బి, షేక్ షైనాబి, షేక్ రెహానా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రగతిశీల విద్యార్థుల ప్రియనేత కామ్రేడ్ జార్జి రెడ్డి స్ఫూర్తితో సాగుదాం... పిడిఎస్ యు

### నామాల ఆజాద్, వెంకటేష్ పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు.

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

అట్టడుగు పేద వర్గాలకు,మహిళలకు,విద్య కావాలని ఆధిపత్య వర్గాలను ఎదిరించి విద్యార్థుల,మహిళల సమస్యలను పరిష్కారం కోసం పోరాడిన జార్జ్ రెడ్డి స్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగాలని పి డి ఎస్ యు జాతీయ నాయకులు నామాల ఆజాద్ పిలుపునిచ్చారు.స్థానిక ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జార్జ్ బతికుంటే తమ దౌర్జన్యాలు అవకాశవాధాలు సాగవని మనువాదులు పన్నాగం పన్ని కత్తులతో దాడి చేసి హతమార్చిన నాటి నుండి నేటి వరకు ప్రగతిశీల గొంతులు జార్జి ఆశయాన్ని నినదిస్తూనే ఉన్నాయని వారు తెలిపారు. ఏ ఉన్మాద శక్తులైతే జార్జ్ ని దాడి చేసి చంపారో ఆ భావాజాలమే అధికార పగ్గాలను పట్టుకొని హింసాయుత పరిపాలన కొనసాగిస్తుంది. నేడు దేశంలో మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద, మనువాద రాజ్య స్థాపన కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. మోడీ విధానాలు దేశ లౌకిక వ్యవస్థకు, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తికి పెను ప్రమాదకరంగా మార్చుతూ




విద్యా సంస్థలను మత ప్రయోగశాలలుగా మార్చేందుకు, నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి, విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించే కుట్రపూరిత చర్యలకు ఒడిగట్టిందని వారు విమర్శించారు. స్కిల్ ఇండియా పేరుతో విద్యార్థులను మోసం చేసేందుకు విద్యారంగాన్ని ప్రైవేటు కంపెనీలకు తాకట్టు పెడుతున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కొల్లగొట్టేందుకు పార్లమెట్ ను సైతం దిక్కరించి యూనివర్సిటీల నూతన ముసాయిదాను ఆమోదించే ప్రక్రియను కొనసాగిస్తున్న తరుణంలో జార్జ్ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.లిపి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీలో భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన భావ ప్రకటన, స్వేచ్ఛ హక్కులను హరిస్తూ, ధర్నాలు, నినాదాలు, నిరసన ప్రదర్శనలు, చేయరాదని

అప్రజాస్వామిక సర్క్యూలర్ తీసుకువచ్చిందన్నారు. హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ గద్దలకు అప్పగించే దుర్మార్గపూరిత చర్యలు చేపడుతున్నదని వారి దుయబట్టారు. ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యలను వ్యతిరేకిస్తూ, ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. పాలకుల విధానాలను విద్యార్థి ,యువత, ప్రగతిశీల శక్తులంతా ఐక్యమై సంఘటితంగా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంలో విద్యార్థి ఉద్యమ కర్తవ్యాలను జార్జిరెడ్డి స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు సందీప్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు కొనకుండా రైతులను దగా చేసిన కాంగ్రెస్..

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.
- పంటలు నేలకొరిగేలోపే న్యాయం చేయండి .
- గోలి మధుసూదన్ రెడ్డి హెచ్చరిక..
- వైరాలో రైతుల బాధలు, ప్రభుత్వ నిర్లక్ష్యం బహిర్గతం చేసిన బీజేపీ నేతలు...
- వైరా నియోజకవర్గంలో పంటలను పరిశీలించిన బిజెపి నేతలు...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 11/ వైరా (అక్షరంన్యూస్)

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వైరా నియోజకవర్గంలోని కొనిజర్ల, వైరా, ఎన్కూర్ మండలాల వ్యవసాయ పొలాల్లో చోటుచేసుకున్న వాస్తవ పరిస్థితులను బీజేపీ నేతలు స్వయంగా పరిశీలించారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, రాష్ట్ర నాయకుడు చిలుకూరు రమేష్ నేతృత్వంలో బీజేపీ బృందం రైతుల మధ్యకు వెళ్లింది. మొక్కజొన్న, వరి ధాన్యంతో నిండిన పొలాలను పరిశీలించిన నేతలు, రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి బాధలను అర్థం చేసుకున్నారు.

"మేము పండించాం... కానీ అమ్మలేక మేమే మునిగిపోతున్నాం" అని రైతులు గుండెను పిండేసేలా వివరించిన వేదన నేతలను కదిలించింది. కొన్ని చోట్ల వర్షం కారణంగా ధాన్యం తడవకుండా రైతులు ట్రాక్టర్ల మీద, ఇంటి ముందర చెట్ల నీడలో దాచిన దృశ్యాలు చలించించాయి.

ఈ దృశ్యాలను చూసిన నేతలు ప్రభుత్వాన్ని తీవ్రంగా ధ్వజమెత్తారు.వర్షాభావం, కూలీల సమస్యలు, ఖర్చుల భారంతో ఇప్పటికే బాధపడుతున్న రైతులు, పంట చేతికి వచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో విలవిలలాడుతున్నారని నేతలు పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ నాయకులు రైతుల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామని తెలిపారు. పంటలు రైతుల భవిష్యత్తు, వారి కుటుంబాల జీవనాధారమని గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోవాలని, లేదంటే బీజేపీ తీవ్ర ఉద్యమానికి దిగుతుందని హెచ్చరించారు.కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కనీస మద్దతు ధర లేకుండా కొనుగోలు జరుగుతుండటంతో రైతులకు నష్టమే మిగులుతోందని వాపోయారు. కొందరు మధ్యవర్తులు ధాన్యాన్ని తక్కువ ధరలకు కొంటున్నారని, అయితే ప్రభుత్వం మాత్రం ధాన్యాన్ని తీసుకునే మొగ్గు కూడా చూపడం లేదని విమర్శించారు. స్థానిక అధికారుల వద్దకు వెళ్లినా వారి స్పందన కేవలం మౌనమేనని ఆయన పేర్కొన్నారు.

పర్యటన అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ, పల్లె స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల కొరత, మద్దతు ధరపై అవిశ్వాసం, వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలు పేరుకే ఉన్నాయని, వాటి ద్వారా రైతులకు లాభం కాకుండా అవినీతి పెరిగిందని ఆరోపించారు.ఇంకా ఈ కార్యక్రమంలో మందడపు సుబ్బారావు, చింతనిప్పు రామారావు,ఆర్ వి ఎస్ యాదవ్,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక బుద్ధుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ : ఆధునిక బుద్దుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం పట్టణంలో ఈరోజు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ, దళిత సంక్షేమ సంఘం తెలంగాణ మాదిగ దండోరా బీసీ, ఎస్సీ ఎస్టీ, ముస్లిం మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెల్లం వెంకటరావు మాట్లాడుతూ... ఆధునిక భారతదేశ చరిత్రలో సామాజిక పరివర్తన ఉద్యమాలకు బలమైన పునాది వేసిన ప్రముఖ గొప్ప వ్యక్తులలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మ జ్యోతిరావు పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే కి చిన్నప్పటినుండి చత్రపతి శివాజీ మహారాజ్ అంటే అభిమానం ఎక్కువ. అందువల్ల శివాజీ, జార్జి వాషింగ్టన్ల జీవిత చరిత్రలు ఆయన మీద ప్రభావితం చేయడం మూలంగా దేశభక్తి. నాయకత్వ లక్షణాలు ఎక్కువగా ఉండేవి. థామస్ రచించిన మానవహక్కులు అనే పుస్తకం పూలే ఆలోచనలను ఎక్కువగా ప్రభావితం చేశాయి అని అన్నారు. పూలే తన స్నేహితుడి వివాహానికి వెళ్ళినప్పుడు బీసీ కులానికి చెందిన వ్యక్తి కావడం మూలంగా కుల వివక్షతకు గురవుతాడు.ఆ క్షణం నుండి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి సమ సమాజ స్థాపన కోసం పాటుపడాలని నిశ్చయించుకున్నాడని అన్నారు. స్వదేశీ మనువాద అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ బహుజనుల స్వశక్తి పాలన ఉండాలని భావించేవాడు. పూలే తన జీవితకాలం అంతా మనువాద సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినారు. సమాజంలోని వితంతువులకు పునర్వివాహం, బాలికలకు విద్య అందించి, అంటరాని కులాలకు పాఠశాలలను ఏర్పాటు చేసిన గొప్ప సామాజికవేత్త అని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన గొప్ప యోధుడు. ప్రాచీన కాలంలో గౌతమ బుద్ధుని తర్వాత అంటరానితనం,కుల నిర్మూలన, మహిళా ఉద్ధరణ కోసం స్వేచ్ఛ సమానత్వం సోదర భావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువల కలిగిన సమసమాజ స్థాపన కోసం పాటుపడిన గొప్ప వ్యక్తులలో ప్రజల చేతనే మహాత్మా అని పిలిపించుకోబడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలేని ఆధునిక బుద్ధునిగా చూడడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు అని అన్నారు. అంతిమంగా పూలే కొనసాగించిన సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన ఉద్యమానికి నీతి నిబద్ధతతో కొనసాగింపులు ఇవ్వడమే వారికి ఇచ్చే నిజమైన గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్ నారాయణ, డాక్టర్ విద్యాసాగర్, ఉదయ్ హాస్పిటల్ యాజమాన్యం ఈటె రాజేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు అలవాల రాజా మాదిగ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఉపాధ్యక్షులు పేరాల నాగరాజు సెక్రటరీ పూసల శ్రీనివాసచారి, బిసి సంఘ నాయకులు బొలిశెట్టి రంగారావు, కాంగ్రెస్ నాయకులు అన్నెం సత్యాలు, రత్నం రమాకాంత్ మామిడి పుల్లారావు, ముస్లిం మైనారిటీ నాయకులు ఎస్.కె. మునాఫ్ సీనియర్ దళిత నాయకులు అరికెల తిరుపతిరావు, చాట్ల రవికుమార్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లకావత్ వెంకటేశ్వర్లు, మేకల లత, వేల్పుల సూర్య వాణి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టు సాధికార కమిటీ సభ్యుడిని కలిసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





- అవన్నీ.. ప్రభుత్వ భూములేనని వివరణ
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పలు అంశాలపై చర్చ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం: సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార కమిటీ హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి పరిశీలనకు రాగా.. ఆ కమిటీ సభ్యులు సునీల్ లీమాయేను శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి కలిశారు. ఈ భూములన్నీ ముమ్మాటికీ ప్రభుత్వ భూములేనని, దశాబ్దాల కాలంలో జరిగిన పరిణామాలను వివరించి వినతి పత్రం అందజేశారు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

సుప్రీంకోర్టు ఎంపవర్డ్ కమిటీ సభ్యుడికి ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి వివరించిన అంశాలు ఇలా..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం

కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో గల 400 ఎకరాల భూమి పూర్తిగా ప్రభుత్వానిదే. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. "కంచ అస్తబల్ పోరంబోకే " అంటే ప్రభుత్వ భూమిగా నమోదైంది.

1975లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ)కి కంచ గచ్చిబౌలి లోని సర్వే నం బర్ 25, ఇతర సర్వే నంబర్లలో ఉన్న మొత్తం భూమికి సంబంధించి.. ప్రత్యామ్నయం చూపించారు.

పైన పేర్కొన్న భూమిని అప్పటి రిజిస్ట్రార్ పంచనామాపై సంతకం చేసిన తర్వాతనే.. రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

రెవెన్యూ, అటవీ శాఖల రికార్డుల ప్రకారం ఆ భూమిని అటవీ భూములుగా నిర్ధారించలేదు.

# ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం:ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ పంపిణీ చేశారు. వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి 28 మందికి రూ. 10.7 లక్షలు మంజూరయ్యాయి. చెక్కులు అందజేశాక కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని



లబ్ధిదారులకు వేగంగా చెక్కులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ అవకాశాన్ని అర్హులంతా సద్విని యోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో..:లి టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు షేక్. ఇమామ్ భాయ్, నాయకులు గోనెల భుజంగరెడ్డి, ఏలూరి శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు, పాపా నాయక్, చారి, ఏసు, మాజీద్, ఎన్. వెంకటేశ్వర్లు, రామ్మూర్తి నాయక్, మల్లెల నాగేశ్వరరావు, తొగర శ్రీను, దేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కు నిలిపివేత..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11/తల్లాడ( అక్షరంన్యూస్)

తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 08:30 గంటల నుండి 10:30 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాయల ప్రసాద్ తెలిపారు.కావున తల్లాడ సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు ప్రజలు రైతులు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## వరంగల్ సభకు దండుకట్టండి పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి.. ఎంపీ వద్దిరాజు

**వరంగల్ సభకు దండుకట్టండి పాతికేళ్ల పార్టీ సభ దద్దరిల్లాలి. గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలి. రాజ్యసభఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 11 /అక్షరం న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భద్రాచలం నియోజకవర్గం నుంచి గులాబీ శ్రేణులంతా దండుకట్టాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. పార్టీ పాతికేళ్ల సభ కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ ఇంచార్జ్ మానె రామకృష్ణ అధ్యక్షతన స్థానిక రెడ్డి సత్రంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర వరంగల్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 27 గులాబీ పార్టీ పండుగ రోజని, ఆ రోజు గ్రామ గ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడాలని అన్నారు. మీరంతా కష్టపడి గెలిపిస్తే.. ఇక్కడి ఎమ్మెల్యే మిమ్మల్ని, పార్టీని ద్రోహం చేసి వెళ్లిపోయారు. అయినా బాధ లేదు. రేపో మాపో మళ్లీ ఉప ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ మళ్లీ గెలవడం ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అంశాల్లో విఫలమవుతోంది. హామీల అమలు దగ్గర నుంచి, పాలనా పరమైన నిర్ణయాల వరకు అభాసుపాలవుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని.. కార్యకర్తలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ దిగ్విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, నాయకులు రావులపల్లి రాంప్రసాద్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు రాంబాబు, నర్సింహ మూర్తి, దొడ్డి తాతారావు, ఆకోజు సునీల్, కృష్ణారెడ్డి, కణితి రాముడు, బోదెబోయిన బుచ్చయ్య, రేసు లక్ష్మీ, సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారునికి ఫ్లూట్ బహుకరించిన ఎంపీ రవిచంద్ర



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 11 /అక్షరం న్యూస్ : భద్రాచలంకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, ఫ్లూట్ వాయిద్య కళాకారుడు తూతిక ప్రకాష్ కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ. 30 వేల విలువ చేసే అధునాతన ఫ్లూట్ పరికరాలను బహుకరించారు. నియోజకవర్గ పార్టీ సమావేశంలో ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావుతో కలిసి వాటిని అందజేశారు. ప్రకాష్ కు కేసీఆర్ అన్న, బీఆర్ఎస్ పార్టీ అన్న అభిమానం ఎక్కువ ఎక్కడ పార్టీ సభలు జరిగినా.. ఉప ఎన్నికలు జరిగినా అక్కడికి వెళ్లి బీఆర్ఎస్ కు అనుకూలంగా ప్రచారం చేస్తుంటాడు. 2023 జనవరి 18న ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు సూచన మేరకు ఎంపీ రవిచంద్ర ఆయనకు కొత్త మోటార్ సైకిల్ ను బహుకరించారు. తనకు ఫ్లూట్ వాయిద్యంలో ఉన్న అనుభవం, సరైన పరికరాలు లేక సాధన చేయలేకపోతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన తక్షణమే ఫ్లూట్ వాయిద్య పరికరాల కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ మేరకు కొనుగోలు చేసిన పరికరాలను శుక్రవారం భద్రాచలంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ ను ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు లు శాలువాతో సత్కరించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 11 /అక్షరం న్యూస్ : బార్ అసోసియేషన్ కార్యదర్శి పూసల శ్రీనివాసచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం మాట్లాడుతూ... చీకట్లో మగ్గిపోతున్న అణగారిన కులాలకు నక్షత్రాల పందిరిని పరిచిన వారు జ్యోతిరావు పూలే అని, మనువాద ధర్మంలో అన్ని రకాలుగా అణచివేయపడుతున్న, దగ్ధమవుతున్న మహిళలను రక్షించి వారికి విద్య కిరీటాన్ని అందించిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే. మూఢాచార వ్యవస్థలను తన జ్ఞానముతో సమాజం నుండి ప్రాలదొరటానికి ప్రయత్నించినాడని, పితృస్వామ్య వ్యవస్థను ఎదిరించి మాతృ స్వామ్య వ్యవస్థను స్థాపించిన నిర్మాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. 200 సంవత్సరాల క్రితమే మూలవాసులు యొక్క చరిత్రను దేశ ప్రజలకు అందించిన మహెూన్నత వ్యక్తి. మనువాద కబంధహస్తాల్లో ఉన్న విద్యా వ్యవస్థను బహుజనులకు అందించి ఉక్కు పిడికెళ్లను ఎదిరించినారని అన్నారు. వితంతువులకు వివాహాలను ప్రోత్సహించి, బాలికలకు విద్యను అందించి అంటరాని కులాలకు పాఠశాలల నిర్మించి సమసమాజ స్థాపనకు కృషి చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడినారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటానికి బాట వేసిన వ్యక్తి, దేశంలోనే మొట్టమొదటి దళిత పాఠశాల నిర్మించి మనువాదాన్ని ఎదిరించిన వ్యక్తి జ్యోతి రావు పూలే అన్నారు. నేటి విద్యావంతులు, మేధావులు, యువకులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సున్నం రమేష్, కోశాధికారి పేరాల నాగరాజు, మాజీ ఏజీపీ పడిసిరి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది పామరాజు తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు: వెల్లుట్ల సంతోష్ కుమార్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యంపథకం పేదవాడి ఆత్మగౌరవ పథకమనికాంగ్రెస్ పార్టీ నాయకుడు వెల్లుట్ల సంతోష్ కుమార్ అన్నారుశుక్రవారం ఆయన మీడియాప్రతినిధులతో మాట్లాడు తూ దేశంలో ఎక్కడ లేనివిధంగా ఉచిత సన్న బియ్యం పేదలకుఅందిస్తున్నఘనతముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు వినూత్న ఆలోచనతోసన్న బియ్యం పథకాన్ని అమలుచేసిపేద ప్రజలమనసు దోచుకు న్నారని వెల్లడించారు సన్న బియ్యం పంపి ణీ ద్వారా 80శాతానికి పైగాబడుగుబలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతు న్నారని పేర్కొంటూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు స్థానికఎమ్మెల్యేమదన్ మోహన్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యం పథ కాన్ని ప్రజలు వినియోగించుకోవాలనిఆయ న సూచించారు

## బిజెపి మనువాదానికి వ్యతిరేకంగా పోరాడమే జ్యోతిరావు పూలే కి మనం ఇచ్చే ఘన నివాళి..



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ : అనగారిన జనాలలో చైతన్యం నింపేందుకు విద్యనే ఆయుధంగా మలిచిన మహనీత మహత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు లు అన్నారు.. మహత్మ జ్యోతిరావు పూలే 188వ జయంతి సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ చంద్రరావు భవన్ నందు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహత్మ జ్యోతిరావు పూలే అనగారిన వర్గాల ప్రజలను చైతన్య పరిచి విద్యను అందించేందుకు విశేష కృషి చేశారని, సాంఘిక దురాచారాలు బాల్యవాహాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారని అన్నారు. స్త్రీ అభివృద్ధి సమాజాభివృద్ధిగా భావించి స్త్రీ విద్య కోసం పాటుపడ్డాడని అన్నారు. రైతు, కూలీలకు చదువు చెప్పేందుకు రాత్రి బడిని ప్రారంభించారని అన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని, మనువాద సమాజాన్ని తూర్పారబట్టారని అన్నారు. నేడు కేంద్రంలోని బిజిపి ప్రభుత్వం మనువాదాన్ని రాజ్యాంగంగా తీసుకువచ్చి సమాజంపై రుద్దాలని ప్రయత్నం చేస్తుందని దానికి వ్యతిరేకంగా పోరాడమే జ్యోతిరావు పూలేకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి సీనియర్ నాయకులు బిబిజి తిలక్, ఎం వి ఎస్ నారాయణ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు, యు జ్యోతి, ఎస్. భూపంద్ర, కోరాడ శ్రీనివాస్, కుంజ శ్రీనివాస్, రాయల రాములు, ముత్యయ్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మహిళా ఆశా వర్కర్ పై లైంగిక-భౌతిక దాడి.

- **భద్రాచలం ఎ.ఎస్.పి కి పిర్యాదు చేసిన బాధితురాలు.**
- **నిందితుల వలన ప్రాణ హాని ఉందంటూ మీడియాని ఆశ్రయించిన మహిళ.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో అమానుష ఘటన చోటు చేసుకుంది. సత్యనారాయణపురం పి.హెచ్. సి లో ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న గిరిజన మహిళ పై చర్ల మండల కేంద్రం లో మెడికల్ షాపు నిర్వహిస్తున్న పంథా రమేష్ లైంగిక వేధింపులు మరియు భౌతిక దాడులకు పాల్పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..వేధింపులు తాళలేక రమేష్ భార్య మరియు అత్తకి బాధితురాలు పిర్యాదు చెయ్యడంతో కోపోద్రేకుడైన రమేష్ తన వారికి ఎందుకు చెప్పావు అంటూ హాస్పిటల్ లో డ్యూటీలో ఉన్న ఆశా వర్కర్ పై దుర్భాషలాడుతు భౌతిక ధాడి చెయ్యడం తీవ్ర సంచలనంగా మారింది..ఐతే ఘాధితులు మండల కేంద్రమైన చర్ల పి ఎస్ లో పిర్యాదు చేసినప్పటికి చర్యలు తీసుకోకపోవడంతో ఈరోజు భద్రాచలం ఏ ఎస్ పి కి పిర్యాదు చేయడంతోపాటు నింధితుల వలన ప్రాణ హాని ఉందంటూ భాధిత మహిళ మీడియా కి వెల్లడించారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివచరణ్ రెడ్డి .



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 11/ అక్షరం న్యూస్ : భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి విచ్చేసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులని మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విచ్చేసిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆదేశాలు మేరకు భద్రాచలం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, మండల అధ్యక్షులు ఆకుల వెంకట్ ప్రధాన కార్యదర్శి మాచినేని భాను, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ బేతంపూడి భరత్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్ మరియు యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.బైక్ ర్యాలీగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకున్నారు.అనంతరం యుబి రోడ్ లోని ఆర్కే షాపింగ్ మాల్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగాజ్యోతిబాపూలే జయంతివేడుకలు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 11/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో శుక్రవారంజ్యోతిబాపూలే 198వ జ యంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అ ర్పించారు ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిప ల్ లక్ష్మీనారాయణ ఆయన చేసిన సేవల ను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆయ నతోపాటు కళాశాల అధ్యాపక బృందం వి ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



కరీంనగర్/ చిగురుమామిడి /ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్)

జ్యోతిబా పూలే119వ జయంతి సందర్భంగా చిగురు మామిడి మండలం లోని సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామం లో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...సమాజంలో పాతుకుపోయిన మూఢత్వాన్ని ఎదిరించి, స్త్రీ విద్య కోసం నిరంతరం తపించిన ఆధునిక సామాజిక ఉద్యమకారుడు సంఘసంస్కర్త శ్రీ మహాత్మా జ్యోతిబాపూలే జీవితం అందరికి ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్,ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్, మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, ఓయు జెఎసి చైర్మన్ గంప శ్రీనివాస్, ఉల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## హాజీపూర్ తండాలో కొనసాగుతున్న ఎన్ఎ స్ఎస్ క్యాంప్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళా శాలకు చెందిన విద్యార్థులు మండలంలోని హాజీపూర్ తండాలో నిర్వహిస్తున్న ఎన్ఎ స్ఎస్ క్యాంపు శుక్రవారం నాటికి 6వ రోజు కొనసాగుతుంది ఈ క్యాంపులోఉన్న వాలం టరీస్ కు షీ టీ %శ% పోలీసులు సమాజంలో బాలికలపై జరుగుతున్న వేధింపులు వాటి కి గల కారణాలు స్త్రీలకు సమాజంలో గౌర వం ఇవ్వాలని అదేవిధంగా యువత ఎ లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కా కూడదని పలు సూచనలు ఇచ్చారు అనం తరం మధ్యాహ్నం గ్రామంలో ఉన్న పల్లె ప్ర కృతివనంలో చెట్లకునీరుపోశారు ఈ కార్య క్రమంలోఎంపీడీవో ప్రకాష్ షీటీం సభ్యులు సుప్రజ శ్రీనివాస్ ప్రోగ్రాంఆఫీసర్ చంద్ర కాం త్ వాలంటరీలుతదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ లో జ్యోతిరావు పూలే జయంతి



కరీంనగర్/ చిగురుమామిడి/ ఏప్రిల్ 11 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ముల్కనూర్, మోడల్ స్కూల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ మరియు ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ.. బహుజన సమాజానికి ఆద్యుడు, సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, కుల వివక్ష పై పోరాడి , మహిళా విద్య కై విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని వారి స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ సమసమాజ స్థాపనకై కృషి చేయాలని విద్యార్థులను కోరారు.విద్యార్థులు డ్రాయింగ్ కాంపిటీషన్ లో జ్యోతి రావు పూలే చిత్రపటాలను వేసి అందరి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బస్తీ చలో అభియాన్




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్:భారతీయ జనతా పార్టీ రా ష్ట్ర శాఖపిలుపుమేరకు శుక్రవారంఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద బస్తీ చ లో అభియాన్ కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి మం డల బిజెపి నాయకులు నిర్వహించారు అ నంతరం ముదిరాజ్ వీధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారిని కలిసి మాట్లాడారు రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చే పట్టిన కార్యక్రమాలు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారుఈ కార్యక్ర మంలో రాష్ట్ర బిజెపి నాయకులు దేవేందర్ బిజెపి జిల్లా మహిళా కార్యదర్శి మ్యతరి సుజాత శ్రీనివాస్ మండల అధ్యక్షుడు న ర్సింలు పట్టణ అధ్యక్షుడురాజేష్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ బీజేవైఎం మండల అధ్యక్షుడుమహేందర్ పట్టణ అధ్యక్షులుకు చలకంటి శంకర్ మాజీ ఎంపీపీ నక్క గంగా ధర్ మాజీ మండల అధ్యక్షుడు ఎస్ఎన్ రె డ్డి మాజీ పట్టణ అధ్యక్షుడునతీష్ మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి ఓబిసిమండలఅ ధ్యక్షుడు సాయిలు కిసాన్ సెల్ అధ్యక్షుడు సంగారెడ్డి సీనియర్ నాయకులు ప్యాలాల రాములు సాయిరెడ్డి శ్రీనివాస్ నరసింహారె డ్డి లక్ష్మా రెడ్డి తదితరులుపాల్గొన్నారు

## జాతీయ ఆరోగ్య మిషన్ సేవలు, నిధుల ఉపయోగం పై సమీక్షా సమావేశం ..

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి,**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్ లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు 'జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం. ) ద్వారా అందిస్తున్న వైద్యసేవలు, నిధుల (ఫండ్స్) ఉపయోగం పై సమీక్షా సమీవేశం నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్ ల పనితీరు మెరుగు పడాలని, మందుల వివరాలు అన్నీ ఈ ఔషధిలో ప్రతిరోజు నమోదు చేయాలని, పి.హెచ్.సి. లో ఉన్నటువంటి మందుల వివరాలు డిస్ప్లే బోర్డు మీద అందరికి అర్ధమయ్యే విధంగా రాసిపెట్టాలని, డ్రగ్స్ స్టాక్ రిజిస్టర్ సరిగ్గా మెయింటైన్ చేయాలని తెలిపారు. ఎక్స్పైరీ మందుల వివరాలు చూసి జాగ్రత్తలు పాటించాలని, సేవల వివరాలు అన్ని ఈ.హెచ్.ఐ. ఎం.ఎస్. లో అప్ డేట్ చేయాలనీ,కొత్తగా వచ్చిన ఎం.ఎల్. హెచ్.పి.లకు, డి.ఈ.ఓ.లకు హెచ్.ఐ.ఎం.ఎస్, ఎం.సి.హెచ్.కిట్, ఎఫ్.పి.ఎల్, ఎం.ఐ.ఎస్, ఆరోగ్య మహిళ, అమ్మకోసం, పి.ఎం.ఎస్.ఎం. ఏ, ఈవిన్, యువిన్, ఈ ఔషధి, ఈ సంజీవని, ఐ.ఎం.ఐ, ఎన్.సి.డి, టెలీ మానస్, వయో వృద్ధుల ఆరోగ్య రక్షణ, ఐ.డి.ఎస్.పి, ఎన్.ఎల్.ఈ.పి.టి. హబ్ మొదలైన జాతీయ ఆరోగ్య మిషన్ పోర్టల్స్ గురించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి వివరించారు.కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. సైదులు, ప్రోగ్రాం అధికారులు డా. వెంకటరమణ, డా. రామారావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. మోతియా కార్యక్రమాలను క్షుణ్ణంగా సమీక్షించారు.డెమో సుబ్రహ్మణ్యం, ఆఫీస్ సూపరింటెండెంట్లు రాజేందర్, ఉమాదేవి, రమాదేవి, హెల్త్ ఎడుకేటర్ అన్వర్ ఎన్.హెచ్.ఎం.(డి.పి.ఓ) దుర్గ, జైసి సీభా, నర్సయ్య,ఎం.ఎల్.హెచ్.పి. లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 25 లోగా అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం అవివాహిత యువకులు దరఖాస్తు చేసుకోవాలి.....

**జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

2025-2026 నియామక సంవత్సరానికి అగ్నివీర్ ఎంపిక పరీక్ష కోసం జిల్లాలోని నిరుద్యోగ అవివాహిత యువకులు ఏప్రిల్ 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ (ట్రేడ్ మెన్ కు 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏదైనా రెండు కేటగిరిలకు దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా ఐటిఐ, డిప్లొమా, ఎన్ సి సి అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషాలలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో చేపట్టడం జరుగుతుందని, అభ్యర్థులు www.joinindianarmy.nic.in% సందర్శించి తమ పేర్లను ఏప్రిల్ 25 లోగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆన్లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత వెబ్ సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చని, అప్డేట్స్ కొరకు వెబ్ సైట్, అభ్యర్థులు వారి ఈ- మెయిల్ ఐడిని పరిశీలించాలని, మెరిట్ ప్రకారం ఎంపిక ఉంటుందని, ఇతర వివరాలకు సికింద్రాబాద్ లోని రిక్రూట్మెంట్ కార్యాలయం ఫోన్ నెంబర్ 040-27740205లో సంప్రదించాలని ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి అండగా పొంగులేటి, మువ్వా...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

కల్లూరు:పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు బాజీ ఇటీవల రోడ్డు ప్రమాదం జరగగా అతని అన్ని విధాలుగా ఆదుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మువ్వా, రోడ్డు ప్రమాదానికి గురైన కల్లూరు వాసి కాంగ్రెస్ నాయకుడు ముస్లిం మైనార్టీ సోదరుడు బాజీ వైద్యం నిమిత్తం 1,50,000 అవసరం కాగా అది తెలుసుకొని కాటేపల్లి కిరణ్ తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ విజయబాబుకి తెలియజేయగా వారు వెంటనే స్పందించి ప్రముఖ వ్యాపారవేత్త పుల్లయ్య బంజర్ వాసి జాబిశెట్టి శ్రీనివాస్ తో మాట్లాడి బాజీ వైద్య ఖర్చులు నిమిత్తం లక్ష రూపాయలు తగ్గించి 50 వేలకే వైద్యం చేయిస్తాను అని చెప్పిన జాబ్ శెట్టి శ్రీనివాసరావు గారు పొంగులేటికి,మువ్వాకి అదేవిధంగా కాటేపల్లి కిరణ్ కు కల్లూరు ప్రజలు అభినందనలు తెలియజేసినారు. అదేవిధంగా మువ్వా బాజీ కుటుంబ ఖర్చులు నిమిత్తం కిరణ్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపినారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు కల్లూరు గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ అఫ్రోజ్, ఆలూరి రామ్ రెడ్డి, ఎనుముల సాయి, అస్సు, ఇజాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోట్రు కృష్ణయ్య కుమార్తె గీత వివాహ వేడుకల లో పాల్గొన్న...టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

కల్లూరు : మండలం లోని ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు కృష్ణయ్య, వెంకట్రావమ్మ దంపతుల కుమార్తె గీత వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## నేడు గండిమాసానిపేట్ లో కుస్తీ పోటీలు

### అన్నదాన కార్యక్రమం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 11/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోనిగండిమాసానిపేట్ లో నేడు కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు వివిధ కులసంఘా ల నాయకులు తెలిపారుఉదయం హనుమా న్ మందిర్ వద్దపూజలు అన్నదాన కార్యక్ర మం ఉంటుందని అనంతరం మధ్యాహ్నం నుండి కుస్తీ పోటీలునిర్వహించనున్నట్లుతె లిపారు కొబ్బరికాయ కుస్తీ మొదలుకొని10 తులాలవెండి కడియంకుస్తీ వరకుఉంటుం దని చుట్టుపక్కల ప్రాంతాల మల్లయోధు లు పోటీలలో పాల్గొనాలని తెలిపారు

## గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పట్టణం లోని గంగసాని నవీన్ బావమరిది అయిన దొడ్డ వెంకటేశ్వర్లు, జానకి నూతన గృహప్రవేశ మహోత్సవం లో సతీ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## కొల్లు కళావతి కి ఘన నివాళులు అర్పించిన ...టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)

ఖమ్మం: పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్దినేని స్వర్ణ కుమారి తోటి కోడలు కొల్లు కళావతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం!

## వార్డ్ ఆఫీసర్ల పర్యవేక్షణ కరువు

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు.



హుస్నాబాద్ /సిద్దిపేట ఏప్రిల్ 11(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పట్టణంలో 18వ వార్డు బుడగజంగాల కాలనీలో పారిశుధ్యం పడకేసింది.3 నెలలు గా డ్రైనేజీల్లో మురికి నీరు చేరి ,కుళ్ళిపోయిన వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతుంది. మురికి నీళ్లలో దోమలు వృద్ధి చెంది మలేరియా టైఫాయిడ్, డెంగు జ్వరాలు వస్తున్నాయని వార్డ్ ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధించిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ కార్యాలకు పరిమితం అవుతున్నారు. వార్డు ఆఫీసర్లు ఉన్నప్పటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాల్సిన పాపాన పోలేదు. కార్యాలయాల్లో ఉంటూ తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో అధికారులపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఎవరు కూడా ఈ సమస్యలపై దృష్టి పెట్టిన సందర్భాలు లేవు.ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని వార్డు ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో త్వరలోనే భారీ బదిలీలు..

- కొందరు ఏసీపీలు,ఎస్హెచ్ఓలకు స్థానచలనం...?
- కీలక ఠాణాలకోసం ఎవరికి వారుగా ప్రయత్నాలు..
- పోలీసుశాఖపై పట్టు బిగిస్తున్న సీపీ.. తనిఖీలు, సమీక్షలతో బిజీబిజీ..

వరంగల్ జిల్లా (క్రైమ్)కమిషనరేట్/అక్షరం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల క్రితం ఐపీఎస్ అధికారుల మూకుమ్మడి బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. ఈక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం కమిషనర్గా బదిలీ కాగా.. ఆయన స్థానంలో సన్ప్రీత్‌సింగ్ బాధ్యతలు చేపట్టారు. సమీక్షలు, సమావేశాలు, ఠాణాల ఆకస్మిక సందర్శనలతో బిజీబిజీగా ఉన్న పోలీస్ కమిషనర్.. కమిషనరేట్ పోలీసింగ్‌పై తనదైన మార్కు వేస్తున్నారు. ఇదే సమయంలో లాంగ్ స్టాండింగ్‌తో పాటు వివాదాస్పద పోలీసు అధికారులు కొందరికి స్థానచలనం తప్పదన్న ప్రచారంతో ఆశావహులు సిఫారసులకు పోటీపడడం చర్చనీయాంశం అవుతోంది.

### వివాదంగా పలు విభాగాలు..

పోలీసు కమిషనరేట్‌లో శాంతిభద్రతలతో పాటు స్పెషల్ బ్రాంచ్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్స్ తదితర విభాగాలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. అయితే ఈ విభాగాల్లో పని చేస్తున్న కొందరు తమ పనులు కాకుండా ఇతరుల విధుల్లో జోక్యం చేసుకుంటూ చికాకు కలిగిస్తున్నారన్న చర్చ ఉంది. వివిధ స్థాయిల్లోని అధికారులు కొందరు తమ సన్నిహితులతో బహిరంగంగానే చర్చిస్తున్నారు. ప్రధానంగా నగరంలో కాసులు కురిపించే 'భూదందా'ల్లో మితిమీరిన జోక్యంపై ఆయా శాఖల అధికారులు నొచ్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న కొందరు ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలపై సీపీ, డీజీపీల వరకు ఫిర్యాదులు వెళ్లాయన్న చర్చ జరుగుతోంది. కీలక ప్రజాప్రతినిధి, కుటుంబసభ్యుల అండదండలున్న ఓ ఏసీపీ తన పరిధిలోని ఠాణాలకు ఎస్‌హెచ్‌ఓలను రాకుండా జాగ్రత్త పడుతున్నారన్న ప్రచారం ఉంది. ఆ అధికారి పరిధి ఓ ఠాణా ఎస హెచ్ఓ



ఓ హోంగార్డు తో పాటు క్రైం హెడ్‌కానిస్టేబుళ్ల ద్వారా లావాదేవీలు జరుపుతున్నారన్న చర్చ బహిరంగంగా సాగుతోంది. కమిషనరేట్ పరిధిలోని మరో ఏసీపీ పెద్దమొత్తంలో డబ్బులు ముట్టజెప్పి పోస్టింగ్ పొందారన్న ప్రచారం పోలీసుశాఖలో హాట్‌టాపిక్‌గా మారింది. వరంగల్ నగరంలోని నాలుగు ఠాణాల్లో నిత్యం భూదందాలు, సెటిల్‌మెంట్లు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు ఉన్నతాధికారుల వరకు వెళ్లగా.. ఓ ఠాణాలో 25 తులాలకుపైగా బంగారం రికవరీ కేసులో 'ఖర్చు'ల కింద పెద్ద మొత్తంలో వసూలు చేయడంపై ఆరా తీస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిబ్బందిపై బూతు పురాణం.. ఫోన్ పే ద్వారా డబ్బుల స్వీకరణ.. 'మీరేమన్న చేసుకోండి నాకింతివ్వండి' అంటూ ఎస్సైలకు టార్గెట్ విధించారన్న ఆరోపణల్లో ముగ్గురు ఎస్‌హెచ్‌ఓలపైనా శాఖాపరమైన విచారణ చేపట్టినట్లు సమాచారం.

### గ్రేటర్ ఠాణాలపైనే అందరి గురి....

గ్రేటర్ వరంగల్ కమిషనరేట్ పోలీస్టేషన్లలో పనిచేసేందుకు కొందరు అధికారులు.. త్వరలో జరిగే బదిలీల కోసం ఇప్పటి నుంచే ఖర్చీఫ్‌లు వేసుకుంటున్నారు. ప్రజాప్రతినిధులకు సన్నిహితులై ఉమ్మడి వరంగల్‌తో పాటు మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో పని చేస్తున్న వారు గ్రేటర్ వరంగల్ ఠాణాలపై గురి పెట్టారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పని చేస్తున్న ఓ ఏసీపీ గ్రేటర్ పరిధిలో పోస్టింగ్ కోసం పొరుగు జిల్లాలోని ఓ సీనియర్ మంత్రితో స్థానిక ప్రజాప్రతినిధులకు సిఫారసు చేయించుకున్నట్లు తెలిసింది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న కొందరు ఏసీపీలు సైతం ప్రధానమైన డివిజన్లపై గురిపెట్టినట్లు ప్రచారం జరుగుతుండగా, అందులో ఒక్కరిద్దరికి హామీ కూడా లభించినట్లు చెబుతున్నారు. కాగా హనుమకొండ, కేయూసీ, హసన్‌పర్తి, సుబేదారి, కాజీపేట, హసన్‌పర్తి, మట్టెవాడ.. నగరం చుట్టూ ఉన్న ధర్మసాగర్, ఆత్మకూరు, గీసుకొండ, వర్ధన్నపేట, ఎల్కతుర్తి తదితర ఠాణాల పోస్టింగ్‌లు పట్టేందుకు పోటాపోటీగా ఇన్‌స్పెక్టర్లు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో కొన్ని ఠాణాలకు ఎస్‌హెచ్‌ఓలు చేరి ఏడాదైనా కాకపోయినప్పటికీ.. వివిధ కారణాలతో స్థానచలనం తప్పదన్న సమాచారంతో ఖర్చీఫ్‌లు వేసుకుంటుండడం పోలీసుశాఖలో చర్చనీయాంశంగా మారింది.

# రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు .... అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

- నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపవద్దు..
- ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులు, మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 11 (అక్షరంన్యూస్)


యాసంగి పంట కొనుగోలు సమయంలో మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం తరుగు తీయవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి పంట కొనుగోలు ఖమ్మం జిల్లాలో ప్రారంభమైందని, జిల్లాలో 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 212 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేశామని, 25 కేంద్రాలు కొనుగోలు ప్రారంభించాయని, 13 కేంద్రాలలో ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో నమోదు చేశారని తెలిపారు. యాసంగి సీజన్ లో జిల్లాలో రైస్ మిల్లులకు ధాన్యం అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం అందించాలని అన్నారు.

కొన్ని రైస్ మిల్లులలో బస్తాకు నాలుగు కిలోల తరుగు తీస్తున్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలులేదని అన్నారు.

ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. రైస్ మిల్లులకు నాణ్యత ప్రమాణాలు లేకుండా ధాన్యం పంపిస్తే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మెమో జారీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. రైస్ మిల్లులు నాణ్యత ప్రమాణాలు లేని ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని, అనవసరంగా తరుగు పేరిట కోతలు విధించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో మరోసారి ధాన్యం భద్రపరిచే గోదాం ఖాళీ అవుతాయని, ఎటువంటి ఇబ్బందులు రావని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల దగ్గర ఏదైనా లోపాలు ఉంటే తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే..

సామాజిక అణచివేతలపై పూలే పోరాటాలు ఆదర్శం..
సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి..
సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 11/అక్షరం న్యూస్ – : సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89 శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలకు జ్యోతిరావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. దళిత, బహుజన, స్త్రీల చదువుకోసం 1848 లోనే తన సహచరి సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారత దేశంలో తొలి పాఠశాలను స్థాపించాడని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడని, బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేసి వారికి మెరుగైన జీవితం అందించారని కొనియాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అందరూ ఆనందంగా బ్రతకాలన్న లక్ష్యాన్ని తన జీవితంలో భాగం చేసుకొని జీవితాన్ని సార్ధకత చేసుకున్న పూలే నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశించిన లక్షలను నెరవేర్చేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, బత్తుల సురేష్, కత్తెర్ల రాములు, అజీజ్, కొచ్చెర్ల జోసెఫ్, కొచ్చెర్ల రాకేష్, సోమయ్య, బాజోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609